

## తొలి వికెట్ కోల్పోయిన ఇంగ్లండ్

లార్డ్స్ వేదికగా జరుగుతున్న రెండో వన్డేలో ఇంగ్లండ్ తొలి వికెట్ కోల్పోయింది. భారత్ నిర్దేశించిన స్వల్ప ఛేదనలో ధనాధన్ ఆడుతున్న ఓపెనర్ టమ్మీ బ్యూమంట్(34) వెనుదిరిగింది. బౌండరీలతో రెచ్చిపోతున్న ఆమెను స్నేహ్ రానా ఎల్బీగా ఔట్ చేసింది. దాంతో, 51 పరుగుల వద్ద ఆతిథ్య జట్టు మొదటి వికెట్ పడింది. ప్రస్తుతం అమీ జోన్స్(24), కెప్టెన్ నాట్ సీవర్ బ్రంట్(4)లు క్రీజులో ఉన్నారు. 12 ఓవర్లకు స్కోర్.. 64/1. ఇంకా ఇంగ్లండ్ విజయానికి 80 రన్స్ కావాలి. వర్షం కారణంగా ఓవర్లు కుదించిన మ్యాచ్‌లో భారత మహిళల జట్టు స్వల్ప స్కోర్‌కే పరిమితమైంది. స్మృతి మంధాన(42) చెలరేగినా.. మిడిలార్డర్ దారుణంగా విఫలమైంది. లార్డ్స్ మైదానంలో ఆతిథ్య జట్టు బౌలర్లు చెలరేగగా టీమిండియా ప్రధాన ప్లేయర్లు కనీసం రెండంకెల స్కోర్ చేయలేకపోయారు. మంధాన ఔటయ్యాక దీప్తి శర్మ(30), అరుంధతి రెడ్డి(14)లు పోరాడడంతో హర్మన్‌ప్రీత్ సేన నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 143 పరుగులు చేయగలిగింది.


# చట్టం

సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

నిజామాబాద్
ఆదివారం
20.07.2025

సంపుటి : 15 సంచిక: 308
పేజీలు: 7 వెల: రూ.5

ఎడిటర్ : సిరిగాద ప్రసాద్





## మహిళ సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తుంది

- మహిళలను వ్యాపారస్తులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాం
- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**చట్టం/ పరకాల :** మహిళలు ఆర్థికంగా ఎదిగాలనే ఆలోచనతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం సంగెం మండల కేంద్రంలోని శాంతి మండల మహిళా సమైక్య భవనం యందు శాంతి మండల మహిళా సమైక్య భవనము మొదటి అంతస్తులో అదనపు గదుల నిర్మాణమునకు (8లక్షల ఎంపీ నిధులతో) వరంగల్ ఎంపీ కడియం కావ్య తో కలిసి పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అంతకుముందు వనమహోత్సవంలో భాగంగా మొక్కలను నాటారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగాలనే ఆలోచనతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు. మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని,వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పరకాల నియోజకవర్గంలోని మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, మహిళా డైరీ ను ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు.32 కోట్ల రూపాయలతో మహిళా భాగస్వామ్యంతో మహిళా డైరీ ఏర్పాటు చేయబోతున్నామని, మహిళలు తన సొంత కాళ్లపై నిలబడేలా ప్రోత్సాహాన్ని అందజేయనున్నట్లు తెలిపారు సంగెం మహిళా సమాఖ్యకు బస్ ను కొనుగోలు చేయడం ద్వారా నెలకు సుమారు 70వేల రూపాయలు ఆదాయం వస్తుందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటున్నామని, నిధులు లేకున్నా ప్రజా సంక్షేమం పట్ల చిత్తశుద్ధి తో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నివాస గృహాలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు సరఫరా, రైతు భరోసా, 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ, యువతకు రాజీవ్ యువ వికాసం, మహిళలకు వడ్డీ లేని రుణాలను, ఇతర సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.



# బోనాలకు పాతబస్తీ ముస్తాబు

- నేడు లాల్‌దర్వాజా శ్రీ సింహవాహిని మహంకాళి బోనాలు
- శోభాయమానంగా అమ్మవారి ఆలయాలు
- ఆకట్టుకుంటున్న డిజిటల్ స్వాగత తోరణాలు
- 3వేల మంది పోలీసులతో బందోబస్తు






**చట్టం, చార్మినార్:** ఆషాఢ బోనాలకు పాతబస్తీ సర్వం సిద్ధమైంది. సింహవాహిని మహంకాళి బోనాల మహోత్సవానికి లాల్ దర్వాజా సర్వంగ సుందరంగా ముస్తాబైంది. ఆదివారం జరిగే ఈ ఉత్సవాలు రాష్ట్రంలోనే అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఇప్పటికే ఉత్సవాలకు సంబంధించి అమ్మవారి ఆలయాలన్నీ రంగురంగుల విద్యుద్దీప కాంతులతో ధగధగ వెలిగిపోతున్నాయి. పురవీధులన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. లాల్‌దర్వాజా మోడ్, ఛత్రినాక, గౌలిపురా, లాల్ దర్వాజా, పూల్ బాగ్‌లో ఏర్పాటు చేసిన డిజిటల్ స్వాగత వేదికలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఇదిలాఉంటే లక్షలాది మంది మహిళలు సంప్రదాయదుస్తులు ధరించి, నెత్తిన బోనాలతో శివసత్తులు, పోతరాజుల నృత్యాల నడుమ నేడు అమ్మవారికి బోనం (నైవేద్యం) సమర్పిస్తారు. ఇంటిల్లిపాది 'మమ్మల్ని సల్లంగా సూడు తల్లీ' అంటూ వేడుకుంటారు.

### భక్తులకు ఇబ్బందుల్లేకుండా ఏర్పాట్లు

లాల్‌దర్వాజా శ్రీ సింహవాహిని మహంకాళి దేవాలయం, చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి దేవాలయం, హరిబౌలి శ్రీ అక్కన్నమాదన్న దేవాలయం, బంగారు మైసమ్మ దేవాలయం, చందులాల్ బేలా ముత్యాలమ్మ దేవాలయం, సుల్తాన్ షాహి శ్రీ జగదాంబ దేవాలయం, నల్లపోచమ్మ దేవాలయం, గౌలిపురా మాతేశ్వరి దేవాలయం, అలియాబాద్ శ్రీ దర్బార్ మైసమ్మ దేవాలయం, ఉప్పుగూడ శ్రీ మహంకాళి దేవాలయం, చాంద్రాయణగుట్ట శ్రీ దేవి దేవాలయం, కుమ్మర్‌వాడి శ్రీ కనకదుర్గ దేవాలయం, మురాద్‌మహల్ శ్రీ మహంకాళి దేవాలయం, రాంభక్షీబండ శ్రీ బంగారుమైసమ్మ దేవాలయం, మేకల్ బండ శ్రీ నల్లపోచమ్మ దేవాలయం, మీరాలం మండి శ్రీ మహంకాళేశ్వర దేవాలయం, ఆలీజాకోట్ల కోటమైసమ్మ దేవాలయాలతో పాటు ఆలయ పరిసరాలను పూలతో అందంగా ముస్తాబు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా క్యూ పద్ధతిలో అమ్మవారిని దర్శించేందుకు వీలుగా ఆలయ పరిసర ప్రాంతాల్లో బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఇప్పటికే రాష్ట్ర సమాచార, ప్రసారాల శాఖ ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపడుతున్నారు.

### కట్టుదిట్టమైన బందోబస్తు

ఆదివారం జరిగే పాతనగర బోనాల ఉత్సవాల్లో పాల్గొనడానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, వివిధ రంగాల ప్రముఖులు, సినీనటులతో పాటు లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉండడంతో నగర పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. దక్షిణ మండల డీసీపీ స్నేహ మెహ్రా ఆధ్వర్యంలో ఛత్రినాక, షాలిబండా, ఫలక్‌నుమా, మొఘల్‌పురా, చాంద్రాయణగుట్ట, ఫలక్‌నుమా ఇన్‌స్పెక్టర్లు బందోబస్తును ఏర్పాటు చేశారు. పాతబస్తీ బోనాల వేడుకలో మొత్తం 3వేల మంది పోలీసులు బందోబస్తులో పాల్గొంటున్నారు.

## నూతన అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**చట్టం బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండలం లోని ఎల్లారం తాండలో నూతన అంగన్‌వాడీ భవనాన్ని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం అందించడంతో పాటు పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తున్న అంగన్‌వాడీల సేవలను ఆయన అభినందించారు. అంగన్వాడీల బలోపేతం, ఆధునీకరణ దిశగా ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు సి డి పి ఓ కళావతి సూపర్వైజర్ వినోద , కవిత, అంగన్వాడి టీచర్లు ప్రమీల. వీణ రాణి, సావిత్రి .శేష భాయ్. ఈసీ బాలకృష్ణ . కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగాధర్ ,బిచ్కుంద మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శంకర్. డెలికేట్ విట్టల్ రెడ్డి పుల్కల్ మాజీ సొసైటీ చైర్మన్ వెంకటరెడ్డి, నాగనాథ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వం మహిళలకు పెద్దపీట

**చట్టం న్యూస్ లింగంపేట్ :** మహిళల శక్తి చరిత్రలో నిలిచిపోయిందని మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్ రావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల నమూనాను భవనాన్ని ఆయన ప్రారంభించారు అనంతరం ఎల్లారెడ్డి నియోజకవర్గం లోని లింగంపేట మండలంలోని వేడుకల మండపంలో శుక్రవారం నియోజక వర్గ స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. లింగంపేట, ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట, గాంధారి, సదాశివనగర్, రామా రెడ్డి, తాడ్వాయి, రాజంపేట మండలాల నుండి వచ్చిన డ్వాక్రా మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సంబరా లలో భాగంగా ముందుగా డ్వాక్రా మహిళలు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు బోనాలతో స్వాగతం పలికారు అనంతరం గజమాలతో సన్మానించారు. ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా మహిళలకు శుభాంకాంక్షలు తెలిపారు. మహిళల శక్తి పురాణాల్లో చెప్పబడిందని, కుటుంబాలు బాగుండాలంటే మహిళే కీలకమని తెలిపారు. నియోజకవర్గంలోని మండలానికి 10 కుట్టు మిషన్ల చొప్పున అన్ని మండలాలకు అందజేస్తానని హామినిచ్చారు. మహిళలు రాజకీయంగా ఎదగాలని, తనవంతుగా సాయం ఉంటుందని



తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలల్లోనే నియోజకవర్గ కేంద్రంలో నూతన బస్సు ప్రాంగణం నిర్మాణం పూర్తిఅయిందని మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత విద్యుత్, సిసి రోడ్డు వేస్తామన్నారు. ని యోజక వర్గంలో మరిన్ని ఫ్యాక్టరీలను తీసుకువస్తానని తెలిపారు ఎల్లారెడ్డికి సీఎం రెవంత్రెడ్డిని తీసుకువచ్చి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని తెలిపారు. అనంతరం బ్యాంక్ లింకేజి రూ.20 కోట్ల చెక్కులను డ్వాక్రా మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సెర్చ్ డైరెక్టర్ గోపాల్ రావు, అదనపు ఏపిడి విజయలక్ష్మి, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత, లింగంపేట జడ్పీ సభ్యురాలు ఏలేటి శ్రీలత సంతోష్‌రెడ్డి ఏటీఎం శ్రీనివాస్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నారాగౌడ్, ఏపిఎంలు శ్రీనివాస్, సురేస్, సాయిలు, రాజయ్య, శోభారాణి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు పుష్ప, ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**చట్టం /హనుమకొండ:** కాజీపేటలోని రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ను పరిశీలించేందుకు కాజీపేటకు వచ్చిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ నుండి ప్రత్యేక రైలులో కాజీపేట రైల్వే స్టేషన్ కు చేరుకున్న కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మొక్కను అందించి స్వాగతం పలికారు.



## నీటి విడుదల కోసం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వినతి

**చట్టం కొల్చారం :** నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కార్యాలయంలో కలసి, సాగునీటి సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ వినతి పత్రంలో కొండపోచమ్మ రిజర్వాయర్ నుంచి హల్దీ వాగు ద్వారా వెల్దుర్తి, మాసాయిపేట్, కొల్చారం మండలాలకు, అలాగే సింగూరు రిజర్వాయర్ నుంచి కొల్చారం మండలంలోని సాగు భూములకు తక్షణం నీటిని విడుదల చేయాలనీ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, ఆయా ప్రాంతాలకు సాగునీటిని విడుదల చేయడం కోసం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని అన్నారు.



చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
నిజామాబాద్
ఆదివారం
20.07.2025


# 150 మంది విద్యార్థులకు ఐడి కార్డులు, టైలు, బెల్టులు అందజేత

- పాత్లవత్ సంతోష్ నాయక్ సేవలు స్ఫూర్తి దాయకం
- ఎంఈఓ మనోహర్, ప్రధాన ఉపాధ్యాయులు ఇమ్మానుయేల్ వ్యాఖ్య



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** ఫరూఖ్‌నగర్ మండలంలోని వెలిజర్ల గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న వారికి సంతోష్ నాయక్ సహకారంతో విద్యార్థులకు గుర్తింపు కార్డులు, టైలు, బెల్టులు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన పాత్లవత్ సంతోష్ తన వంతు బాధ్యతగా 150 మంది విద్యార్థులకు పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మేము చదువుకున్న రోజులలో మౌలిక వసతుల లేని పరిస్థితుల్ని ఎదుర్కొన్నాం. నేటి విద్యార్థులు అలాంటి ఇబ్బందులు ఎదుర్కోవద్దన్న ఆశయంతో సహాయం చేస్తున్నామని పేర్కొన్నారు. భవిష్యత్తులో పాఠశాల అవసరాల దృష్ట్యా ఎల్లవేళలా సహకరించేందుకు సిద్ధమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ మనోహర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇమాన్యుయేల్ మాట్లాడుతూ...ఇలాంటి సేవా కార్యక్రమాలు అభినందనీయమైనవి. యువత సామాజిక బాధ్యతతో ముందుకు రావాలి. పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కొనియాడారు. ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసించిన వారు 99% గురుకుల లో సీట్లు పొందారని, కార్పొరేట్ కు దీటుగా మెరుగైన విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందంతో పాటు గ్రామ యువ నేతలు తుప్పరి కుమార్, కావాలి రాధాకృష్ణ, తుప్పరి వెంకటేష్, కావలి ప్రభు, కావలి వెంకటేష్, కావలి యుగంధర్, దొడ్డి నరసింహులు, మన్మరి కిరణ్, మహేశ్వరం వరప్రసాద్ తదితరులు, గ్రామస్తులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బోనాల సందడికి సిద్ధమైన ఎల్లారెడ్డి

- అమ్మవారికి పట్టు వస్త్రాలతో పాల్గొననున్న ఎమ్మెల్యే



**చట్టం, ఎల్లారెడ్డి :** ఆషాఢమాసం చివరి ఆదివారం సందర్భంగా ఎల్లారెడ్డి పట్టణం భక్తిశ్రద్ధలతో నిండిపోనుంది. పట్టణంలోని ముత్యాల పోచమ్మ ఆలయంలో జూలై 20వ తేదీ ఆదివారం బోనాల మహోత్సవం ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ సిద్ధమైంది. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో, పూలతో అద్భుతంగా అలంకరించారు. పట్టణంలోని ప్రధాన వీధులన్నీ కాషాయ వాతావరణంతో మెరిసిపోతున్నాయి. ఈ పుణ్యకార్యానికి మహిళలు పెద్ద సంఖ్యలో బోనాలు సమర్పించేందుకు సిద్ధమవుతున్నారు. పలు ప్రాంతాల నుండి భక్తులు తరలివస్తుండటంతో ఆలయ ప్రాంగణం భక్తిజనసంద్రంగా మారనుంది. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు బోనాల ఉత్సవంలో పాల్గొననున్నారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. స్థానిక ఎమ్మెల్యే కు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారన్నారు.. బోనాల పండుగ నేపథ్యంలో పోలీసు శాఖ భద్రతా ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టినట్టు సమాచారం. బోనాల సందర్భంగా శాంతి భద్రతలు కాపాడేందుకు ప్రత్యేక బృందాలు విధుల్లో నిమగ్నమయ్యాయి. భక్తులు పుణ్యంగా జరుపుకునే ఈ ఉత్సవానికి, ఆలయ కమిటీ, ప్రజాప్రతినిధులు, స్థానిక సంస్థల నుంచి ఉత్సాహభరిత సహకారం లభిస్తోంది. పండుగ సందడితో పట్టణమంతా భక్తిరసంతో నిండిపోనుంది.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో శనివారం రోజు ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి, ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా వారు వినయ్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిమ్మీ రవి, విజయ్ అగర్వాల్, శాల ప్రసాద్, ఆకుల రాము, ఇట్టేడి నర్సారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఈ సమాన్స్ నిర్వహణపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలి



**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** ఈ సమాన్స్ నిర్వహణపై పోలీస్ సిబ్బందికి స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అన్నారు. పోలీస్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాల్ యందు కోర్ట్ డ్యూటీ ఆఫీసర్లకు " ఈ సమాన్స్ " శిక్షణ కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కోర్ట్ డ్యూటీ ఆఫీసర్లను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రతి కేసులో సంబంధిత వ్యక్తులకు సమయానుగుణంగా ఈ సమా న్స్ జారీ చేయాలన్నారు. పారదర్శకత, వేగవంతమైన సేవలకై టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించాలన్నారు. సంబంధిత డిజిటల్ ప్లాట్ ఫామ్లను వాడడంలో శిక్షణ తీసుకుని ప్రతి ఆదేశాన్ని రికార్డు చేయాలని సూచించారు. సంబంధిత అన్ని కోర్టుల నుండి సమన్సు జారీ చేసిన వాటిని అట్టి సమాన్స్ లను పోలీస్ స్టేషన్లో వారు డౌన్లోడ్ చేసుకుని ఆ సమాన్స్ ను వాటిని త్వరితగతిన సర్వ్ చేయాలి అని తెలిపారు. ఈ శిక్షణను సిబ్బంది సద్వినియోగపరుచుకొని శిక్షణ పూర్తి అయిన అనంతరము సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్ఎచ్ లకు ఈ శిక్షణ గురించి క్లుప్తంగా తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదనపు డీసీపీ (అడ్మిన్) బస్వారెడ్డి, సి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ సతీష్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ శ్యాం కుమార్, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని కోర్ డ్యూటీ ఆఫీసర్లు, ఐటి కోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు భరోసా



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతలో భాగంగా స్వయం సహాయక సంఘాలలోని మహిళా సభ్యులు ఏదైనా సాధారణ మరియు ప్రమాదవశాత్తు మరణిస్తే సంఘాలు , కుటుంబాలపై ఆర్థిక భారం పడకుండా వారికి ప్రభుత్వమే భీమా ప్రీమియం చెల్లించి ప్రమాద బీమా మరియు రుణబీమా కల్పించడం జరిగింది. ఇందులో భాగంగా నేడు చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు ,కమిషనర్ అశ్రిత్ కుమార్ , వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, ప్రమాదవశాత్తు మరణించినటువంటి కుటుంబ సభ్యులకు చెక్కులను అందజేయడం జరిగింది. నాయిని బాలమణి (10,99,029), నీలం సరిత (10,37,255), పంతం మహేశ్వరి (10,00,000), ఆకారం పూజిత (10,00,000), పైన మరణించిన వారి కుటుంబ సభ్యులకు చెక్కులు అందజేయడం జరిగింది. స్వశక్తి సంఘంలో సభ్యురాలిగా ఉంటూ రెగ్యులర్‌గా పొదుపు చేస్తున్న వారందరికీ ప్రభుత్వం రూ.10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించిందనీ, ప్రమాదవశాత్తు ఎవరైనా మరణిస్తే భీమా చెల్లిస్తారన్నారు. శాశ్వత అంగవైకల్యం ఉంటే రూ.5 లక్షలు ఇవ్వనున్నారనీ, రుణాలు పొందిన వాళ్లు సహజ మరణం పొందినా, ప్రమాదశాత్తు మరణించినా లోన్ బీమా కింద వారు బ్యాంకు లింకేజీ కింద తీసుకున్న రుణం రూ.5 వేల నుంచి 2 లక్షల రూపాయల వరకు ప్రభుత్వం సంబంధిత బ్యాంకుకు చెల్లిస్తుందన్నారు. ఈ పథకాన్ని స్త్రీనిధి బ్యాంకు అమలు చేస్తున్నదనీ మరణించిన వాళ్లు సంఘ సభ్యురాలై ఉండాలి, వారి బ్యాంకు ఖాతా పుస్తకం, సంఘంలో సభ్య రాలైనట్లు సంఘం తీర్మానం కాపీ, మరణ ధ్రువీకరణ పత్రం, ఎఫ్ఐఆర్, తదితర ధ్రువీకరణ పత్రాలు మెప్మా సిబ్బందికి ఇవ్వాల్సి ఉంటుందన్నారు. అంగవైకల్యం పొందిన వాళ్లు 50 శాతం అంగవైకల్యం ఉన్నట్లు సదరం సర్టిఫికెట్ సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. లోన్ బీమా ద్వారా రుణాలు పొందిన వాళ్లు చెల్లించాల్సిన రుణ మొత్తాన్ని 2 లక్షల వరకు సంబంధిత బ్యాంకుకు ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు, కౌన్సిల్ సభ్యులు నాయిని చంద్రం, దాసరి భాగ్యలక్ష్మి, విద్యాసాగర్(టీఎంసీ), జ్యోతి, రేణుకా(కమ్యూనిటీ ఆర్గనైజర్ లు), శశిధర్ రెడ్డి, శ్రీ నిధి అధికారులు, బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేకేపై రహదారిపై ఆర్టీసీ బస్సు, లారీ ఢీ.. పలువురికి తీవ్రగాయాలు



**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** కేకేపై రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లింగంపేట మండలం ఎల్లమ్మ తండా సమీపంలో శనివారం సాయంత్రం యాక్సిడెంట్ జరిగింది. బస్సు, లారీ ఎదురెదురుగా ఢీకొనడంతో పలువురు తీవ్రంగా గాయపడ్డారు.వివరాల్లోకి వెళ్తే.. లింగంపేట నుంచి కామారెడ్డికి వెళ్తున్న ఆర్టీసీ బస్సు, కామారెడ్డి నుంచి లింగంపేట వైపు వస్తున్న లారీ ఎదురెదురుగా ఎల్లమ్మ తండా వద్ద ఢీకొన్నాయి. దీంతో బస్సులో ప్రయాణిస్తున్న పలువురికి తీవ్ర గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. బస్సులో వందమందికి పైగా ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే లారీ డ్రైవర్ సైతం తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని పెర్కిట్ లో శనివారం రోజు ఆర్మూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ మున్నుభాయ్, ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి, ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. హబీబా బేగం 15000రూపాయలు, ఎండి నహీం 60000రూపాయలు, సాదియా బేగం 13, 500రూపాయలు, చెలిమెల మాలిని 17000రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సోదరులు సాజిద్, సలీం, చాంద్ భాయ్, అలీ భాయ్, రియాజ్, ఖాదర్, రెహమాన్ పాల్గొన్నారు.

## 100 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట జిల్లాలోని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) మహిళా సంఘం సభ్యులు 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా శనివారం రోజున కోమటి చెరువు నెక్లెస్ రోడ్ వద్ద పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) మహిళా సంఘం సభ్యులు, ఓబి లు ఏర్పాటు చేసినటువంటి స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ లో పాల్గొన్న చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు, కమిషనర్ అశ్రిత్ కుమార్, వైస్ చైర్మన్ జంగిటి కనక రాజు, వడ్లకొండ సాయి (కౌన్సిలర్). మహిళా పొదుపు సంఘాల మహిళలు తమ ఉత్పత్తులను ఈ ఫెస్టివల్లో ప్రదర్శించి అమ్మకాలు చేయడం జరిగింది. ఇట్టి ప్రదర్శనలో తినుబండారాలు, పిండి పదార్థాలు, సేంద్రియ పద్ధతిలో పండించిన కూరగాయలు, మట్టి గాజులు, బట్ట సంచులు, దీపాల వత్తులు ఇలా 65 స్టాల్ లను ఏర్పాటు చేసి వాటిని ప్రదర్శించడం జరిగింది. చైర్పర్సన్ వారి వద్ద నుండి మట్టి గాజులను కొనుగోలు చేయగా కమిషనర్, వైస్ చైర్మన్ సేంద్రీయ పద్ధతిలో పండించిన కూరగాయలను కొనుగోలు చేశారు. మహిళలు ఇలాగే అన్ని రంగాల్లో ముందుండి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. పట్టణ పేదరిక నిర్మూలాన సంస్థ ఆధ్వర్యంలో స్టీట్ ఫుడ్ వెండర్ లో ఆసక్తి గలవారికి 10 వేల రూపాయల నుంచి 50 వేల రూపాయల వరకు సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ (ఎస్ హెచ్ జీ) చేతి వృత్తుల వారికి 50 వేల రూపాయల నుంచి 3 లక్షల రూపాయల వరకు ఋణం మంజూరు చేయడం జరిగిందని అట్టి జాబితాలో మంజూరు కాబడిన లబ్ధిదారులు వారికి ఏ ఏ రంగాలలో ఆసక్తి మరియు వారు పట్టణంలో ఏర్పాటు చేసుకోబోయే స్టాల్ లను ముందుగా ఇట్టి ప్రదేశంలో ప్రదర్శించడం కోసం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో పూర్తిగా 65 స్టాల్ లను ఏర్పాటు చేశారన్నారు. పాని పూరీ రుచి చూసిన మున్సిపల్ చైర్పర్సన్,మున్సిపల్ కమిషనర్ మరియు వైస్ చైర్మన్. మట్టితో తయారు చేసినటువంటి గాజులను మున్సిపల్ చైర్పర్సన్ కొనుగోలు చేశారు.

## బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య ఫ్లెక్సీల ఘర్షణ రగడ

- ప్రోటోకాల్ పాటించని అధికారుల పై చర్యలు తీసుకోవాలి
- జహిరాబాద్ లో వేడెక్కిన రాజకీయం
- ఆర్డీవో కి పిర్యాదు చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు




**చట్టం న్యూస్ జహీరాబాద్:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని సెట్విన్ కార్యాలయంలో శనివారం సర్టిఫికెట్ల పంపిణి కార్యక్రమంలో ప్రోటోకాల్ పాటించక పోవడం చాలా సిగ్గుచేటని స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది పూర్తిగా అధికారుల వైఫల్యమే అని ఆరోపించారు. స్టేజ్ పై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి స్థానిక శాసనసభ్యులు కొనింటి మానిక్ రావు ఫోటో పెట్టకపోవడం చాలా బాధాకరని అన్నారు. ప్రజలచే ఎన్నుకోబడిన స్థానిక ముద్దు బిడ్డ ఎమ్మెల్యే మాణిక్ రావు ఫోటో లేకపోవడం, కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పున్నా ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇలాంటి చర్యలు తాగదని అన్నారు. కనీసం సంబధిత అధికారులు కూడ గౌరవించకపోవడం చాలా దుర్మార్గపు చర్య అని అన్నారు. అధికారుల తీరుతో ప్రజలే ముక్కు మీద వేలు వేసుకున్న పరిస్తితి ఏర్పడిందని అన్నారు. దీనిపై తప్పకుండా స్పందించి సంబంధిత అధికారుల పై చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని వారన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మచ్చేందర్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు బండి మోహన్,మాజీ సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు రవికిరణ్,ఎస్సి సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, సీనియర్ నాయకులు నామ రవి కిరణ్, జహీరాబాద్ మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరు రాథోడ్, మాజీ సర్పంచ్ లు జగదీష్, విజయ్, నాయకులు వహీద్, ఆనందం, ఇస్మాయిల్, వెంకట్, నర్సింహా రెడ్డి, శంకర్ పటేల్, దీపక్ అప్పి, నిజామ్, గణేష్, చంద్రయ్య, వెంకట్ సాగర్, రాథోడ్ భీమ్ రావు నాయక్, మోహన్ రాథోడ్,దశ్రత, లావణ్ సందీప్, మధు, సంతోష్ సాగర్, ప్రవీణ్ మేస్సి, అంజి,మోహన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణం కాపాడుకోవాల్సిన భాద్యత అందరిది



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** పర్యావరణాన్నీ కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద వుందని మహాముత్తారం మండలము ములుగు పల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి రాజేంద్ర ప్రసాద్ అన్నారు. మొక్కలు నాటే కార్యక్రమం లో భాగంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు టీచర్స్ కలిసి వివిధ రకాల మొక్కలు నాటారు. అనంతరం రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఆక్సిజన్‌కు మూలం. చెట్లు అని అవి కార్బన్ డయాక్సైడ్‌ను గ్రహిస్తాయని మరియు వాతావరణ పరిస్థితులను నియంత్రించడంలో సహాయపడతాయని కిరణజన్య సంయోగక్రియ ద్వారా కార్బన్ డయాక్సైడ్‌ను ఆక్సిజన్‌గా మారుస్తాయని అన్నారు. చెట్లు వాతావరణ ఉష్ణోగ్రతను నియంత్రిస్తాయని మరియు నేల సంతానోత్పత్తిని మెరుగుపరుస్తాయని వర్షాలు కురిపించి వన్యప్రాణులు జీవించడానికి మరియు వృద్ధి చెందడానికి కూడా అవి చాలా ముఖ్యమైనవని అన్నారు. చెట్లు సౌందర్యపరంగా ఆహ్లాదకరమైన ప్రకృతి దృశ్యాన్ని అందిస్తాయని అన్నారు అవి జీవులకు అనేక ప్రయోజనాలను అందిస్తాయని అన్నారు ఇళ్లలో పొలం గట్ల వెంట కూడా చెట్లు నాటాలని అన్నారు పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం అనిల్ నాయక్, సకారం నాయక్, కామిడి సతీష్ రెడ్డి, ఎస్ చంద్ర కళ, సుధాకర్ రెడ్డి, పి ఈ టీ వెంకటేష్, ఆర్ట్ టీచర్ బోనాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధిని పెంచడానికి ఎల్లవేళలా కృషి చేస్తా



**చట్టం రామగుండం :** రామగుండం మండలం విద్యాధికారిగా గోదావరిఖని బాలికల ఉన్నత పాఠశా ల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న జింక మల్లేశంకు జిల్లా విద్యాధికారిగా బాధ్యతలు అప్పగించడంతో అతను విధుల్లోకి చేరారు. ఈ సందర్భంగా జింక మల్లేశం పాత్రికేయులతో మాట్లాడుతూ..... రామగుండం మండల స్థాయిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడమే కాకుండా వారిలో నైపుణ్యత పెంచడం కోసం పలు రకాల చర్యలోను సమిష్టి కృషి తీసుకుంటామన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో ఎవరైనా ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి వ్యవహరిస్తే వెంటనే పర్యవేక్షణ చేసి పరిశీలించి తగిన ఆధారాలు దొరికితే వెంటనే ప్రభుత్వానికి జిల్లా విద్యాశాఖ అధికారి ద్వారా తెలియజేస్తామని అన్నారు. రామగుండం పరిధిలో ప్రైవేటు గాని ప్రభుత్వ పరంగా గాని నడిచే పాఠశాలల్లో ఏవైనా సమస్యలు ఏర్పడిన లేదా తప్పులు దొర్లిన వెంటనే సందర్శించి కారణాలు తెలుసుకొని తగిన చర్యలు తీసుకోవడం కోసం అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నైపుణ్యత పెంపొందించడం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏఐ విధానాన్ని సక్రమంగా అమలు జరిపేలా కృషి చేస్తూ హాజరు శాతం పెంచుతామన్నారు.ఇప్పటివరకు ఉపాధ్యాయుల హాజరు శాతం 95% ఉందని స్టూడెంట్స్ మాత్రం కొంత తగ్గిందని దాన్ని పెంచడం కోసం మరింత కృషి చేస్తామన్నారు.బుక్స్ గాని నోట్స్ గాని ఇంకా ఉపయోగపడేటువంటి వస్తువులు ఏవైనా తక్కువగా ఉంటే రివ్యూ కమిటీ లో చర్చించి తగిన విధంగా పూర్తిస్థాయిలో విద్యార్థిని విద్యార్థులకు అందించేలా కృషి చేస్తామన్నారు మధ్యాహ్న భోజన పథకం పూర్తిస్థాయిలో అందేలా పర్యవేక్షణ చేస్తూ కాంప్లెక్స్ హెచ్ఎం లకు సి ఆర్ లతో మాట్లాడి మారుమూలలో ఉండే స్కూల్లో సైతం ఈ మధ్యాహ్న భోజనం పూర్తి స్థాయిలో అమలుపరిచేలా కృషి చేస్తామని అన్నారు. ప్రస్తుతం గోదావరిఖనిలో ఉన్న చైతన్య స్కూల్ విద్యా సంస్థలపై కొన్ని ఫిర్యాదులు వచ్చాయని ఆ ఫిర్యాదులను పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ చేస్తామని ఎంక్వైరీలో ప్రభుత్వ అనుమతి, అటెండెన్స్ రిజిస్టర్లు,అడ్మిషన్ రిజిస్టర్లు పరిశీలన చేసి సక్రమంగా ఉంటే సహకరిస్తామని సక్రమంగా లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తప్పకుండా డీఈఓ కు ఫిర్యాదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరడం జరుగుతుందని జింక మల్లేశం తెలిపారు.

## ఎల్ఓసి అందజేసిన వినయ్ కుమార్ రెడ్డి



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మండలం మంథని గ్రామానికి చెందిన డ్యాగల భువనేశ్వర్ గుండె జబ్బుతో బాధపడుతు సర్జరీ కోసం నిమ్స్ ఆస్పత్రిలో చేరికయ్యారు. వారి కుటుంబ సభ్యులు కాంగ్రెస్ నాయకులు, ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డికి, విన్నవించడంతో వారు వెంటనే శస్త్ర చికిత్స కోసం స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్ఓసి ద్వారా రెండు లక్షల 50 వేల రూపాయలను అతని భార్య సువర్ణకు హైదరాబాదులోని జూబ్లీహిల్స్ వారి కార్యాలయంలో అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులు ఎల్ఓసి కాపీ ఇప్పించిన ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ధృవపత్రాలు అందజేత



**చట్టం న్యూస్ జహీరాబాద్:** పట్టణంలోని సెట్విన్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందిన అభ్యర్థులకు శనివారం ధ్రువ పత్రాలు అందించిన జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్‌కుమార్ శెట్కార్, మరియు తెలంగాణ రాష్ట్ర సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపి సురేష్ శెట్కార్ ,సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి గార్లు మాట్లాడుతూ సెట్విన్ లో శిక్షణ పొందిన అభ్యర్థులు స్వయం ఉపాధితో చాలా మంది నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందన్నారు. సెట్విన్‌లో శిక్షణ పొందే అభ్యర్థులకు ఉజ్వల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25% ఫీజు చెల్లిస్తామని చెప్పడం చాలా అభినందనియమన్నారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ యండి వేణుగోపాల్‌రావు, అర్డీవో రాంరెడ్డి, మాజీ టిజిఐడిసి చైర్మన్ మహ్మద్ తన్విర్, సిడిసి చైర్మన్ ముబీన్, మున్సిపల్ కమిషనర్ సుభాష్ రావు, ఎంపిడిఓ మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి,డిసిసి జనరల్ సెక్రటరీ మల్లికార్జున్ రెడ్డి, శుక్లవర్ధన్ రెడ్డి, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువజన నాయకులు,ఎన్ ఎస్ యు ఐ, మరియు సెట్విన్ శిక్షణ సిబ్బంది, అధికారులు, శిక్షణ పొందిన అభ్యర్థులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

## అంబులెన్స్ ఏర్పాటు



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని వేల్పూరు సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో బై.పి.సి సెకండ్ ఇయర్ చదువుతున్న కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన దళిత బిడ్డ గడ్డం సంతోష్, 17సం. విద్యార్థి కుటుంబం నిరుపేదలనీ, శవాన్ని ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రి నుండి వారి స్వగ్రామానికి తరలించడానికి కనీసం దారి ఖర్చులు కూడా లేవని అధికారుల ద్వారా తెలిసి ఈ.ఆర్ ఫౌండేషన్ చైర్మన్, చార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్, తనకు తెలియగానే వెంటనే స్పందించి ఫౌండేషన్ ప్రతినిధులు అర్గుల్ సురేష్, డిష్ రాంప్రసాద్, లను పంపి డెడ్ బాడీని వారి స్వగ్రామానికి తీసుకువెళ్ళడానికి ఈఆర్ ఫౌండేషన్ తరపున ఉచితంగా అంబులెన్స్ సౌకర్యాన్ని కల్పించారు.

## మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన మాజీ ఎంపీపీ మొబిన్ ఖాన్



**చట్టం రెంజల్ :** రెంజల్ మండలం శనివారం సాటాపూర్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో మధ్యాహ్న భోజనాన్ని మాజీ ఎంపీపీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొబిన్ ఖాన్ విద్యార్థిని విద్యార్థులతో ముచ్చటించి మాడిపోయిన భోజనాన్ని చూసి చలించి మధ్యాహ్న భోజన నిర్వాకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వము ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించి విద్యార్థిని విద్యార్థులు అధికంగా చేరే విధంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టినప్పటికీ తన సొంత పిల్లలాగా చూసుకోవాల్సిన మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఇష్టానుసారంతో విద్యార్థిని విద్యార్థులకు ఉడికి ఉడకని భోజనంతో పాటు మాడిపోయిన భోజనం అందిస్తున్నట్లు మెనూ ప్రకారం అందించవలసిన మధ్యాహ్న భోజనాన్ని ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షణ లోపంతో జరుగుతుందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు రవి, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, మధ్యాహ్న భోజన నిర్వాహకులు , విద్యార్థిని విద్యార్థులు పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్ లో తనిఖీలు



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో శనివారం రోజు సాయంత్రం ఆర్మూర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సిఐ పి సత్యనారాయణ గౌడ్, ఆర్మూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. శిక్షణ పొందిన స్నిఫర్ డాగ్ల సహాయంతో నార్కోటిక్ డ్రగ్స్, ఇతర చట్టవిరుద్ధమైన పదార్థాలను గుర్తించడానికి ఆపరేషన్ నిర్వహించామని ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు.

## క్షయవ్యాధి అంతం మనందరి బాధ్యత



**చట్టం గంగారం:** గంగారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గంగారం నందు ప్రధానమంత్రి టీవీ ముక్తా భియాన్ కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధి స్క్రీనింగ్ నిర్వహించడం జరిగింది అనుమానితులను ఎక్స్రే పరీక్షల నిమిత్తం గూడూరు సామాజిక ఆరోగ్య కేంద్రానికి 102 , ఆర్ బి ఎస్ కే వెహికల్ ద్వారా తరలించారు క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నవారి నుండి తెమడ సేకరించి పరీక్షలు నిర్వహించారు. ఇట్టి క్యాంపులో భాగంగా బరువు తక్కువ ఉండి తరచు వ్యధుల భరిన పడేఅంగన్వాడి పిల్లలను, వ్యాధి లక్షణములున్న పాఠశాల విద్యార్థులను స్థానిక వైద్యాధికారి డా.ప్రత్యూష పరీక్షించారు. అదేవిధంగా క్షయవ్యాధి మందులు వాడుతున్నటువంటి 11 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు తన సొంత ఖర్చులతో పోషకాహార కిట్స్ పంపిణీ చేయడం జరిగింది.అనంతరం డా. ప్రత్యూష మాట్లాడుతూ టీబి ని నయం చేయాలంటే క్రమం తప్పని మందులతో పాటుగా మంచి ఆహారం తీసుకుంటే త్వరగా తగ్గిపోతుంది అని తెలిపారు. కార్యక్రమంలో డా.ప్రత్యూష, డా.శ్రీకాంత్, లక్ష్మి స్టాఫ్ నర్స్, రమాదేవి ఏ ఎన్ ఎం. రాజు ల్యాబ్ టెక్నీషియన్, శ్రీరాములు, రాంబాబు, మోహన్, టీవీ ట్రీట్మెంట్ సూపర్వైజర్ భాస్కర్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మిక శాఖ జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యునిగా న్యాయవాది మాణిక్ రాజు నియామకం



**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** నిజామాబాద్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, సీనియర్ న్యాయవాది బి.మాణిక్ రాజు ను జిల్లా కార్మిక శాఖ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా నియమిస్తు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ చైర్మన్ గా జిల్లా కలెక్టర్, కన్వీనర్ గా జిల్లా అదనపు కలెక్టర్, సభ్యులుగా పోలీస్ కమిషనర్, జిల్లా కార్మిక శాఖ అధికారి, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి, జిల్లా గిరిజన శాఖ అధికారి లతో పాటు కొందరు సామాజిక సేవ కార్యకర్తలు ఉన్నారు. జిల్లా న్యాయసేవ అధికార సంస్థ తరపున న్యాయవాది మాణిక్ రాజు విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా ప్రాతినిధ్యం వహించనున్నారు. భవన కార్మిక సంఘాలతో కలిసి పలు సంక్షేమ పథకాలు వారి దరికి చేరే విదంగా మాణిక్ రాజు కృషి చేశారు. కార్మికులకు కార్మిక చట్టాలు వాటి ప్రయోజనం గూర్చి న్యాయ విజ్ఞాన సదస్సులు ఏర్పాటు చేయించారు. పదుల సంఖ్యలో కార్మికులకు తన స్వంత డబ్బుతో భీమా సౌకర్యం కల్పించారు. పలువురు న్యాయవాదులు రాజు కు అభినందనలు తెలియజేశారు.

## అక్షర పాఠశాలలో ఘనంగా బోనాల వేడుకలు



**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** కామారెడ్డి పట్టణంలోని అక్షర ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు ఘనంగా బోనాల వేడుకలను నిర్వహించారు ఉత్సవాల్లో భాగంగా పిల్లలందరూ బోనాలు ఎత్తుకొని అంగరంగ వైభవంగా అమ్మవారికి బోనాలు సమర్పించారు.సంప్రదాయ బద్ధంగా అలంకరించి భోజనాన్ని భక్తి శ్రద్ధలతో అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సవాల్లో పాల్గొన్నారు, డప్పు చప్పుళ్ళు పోతరాజు వేషధారణ, సంప్రదాయ వస్త్రాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థ చైర్మన్ వెదిరె అశోక్ రెడ్డి, డైరెక్టర్స్ లోకేష్ రెడ్డి, సంగీతారెడ్డి , ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
నిజామాబాద్
ఆదివారం
20.07.2025


# నూతన రేషన్ కార్డుల పంపిణీ

- **అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు**



**చట్టం బిచ్కుంద:** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండల కేంద్రంలోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ మరియు జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు పాల్గొని లబ్దిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదలకు కడుపు నిండా అన్నం పెట్టాలనే గొప్ప సంకల్పంతో ప్రజా ప్రభుత్వం నూతన రేషన్ కార్డుల పంపిణీ చేపట్టిందని తెలిపారు.. కొత్త రేషన్ కార్డుల కోసం పేదవాడి పదేళ్ల ఎదురు చూపులు నేడు ప్రజా ప్రభుత్వం లో ఫలించాయని అన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా 5.61 లక్షల కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసి, 3.10 కోట్ల మందికి ఆహార భద్రత కల్పించామని చెప్పారు. ఒక్కొక్కరికి ఆరు కేజీల ఉచిత సన్నబియ్యం అందిస్తుండడంతో పేదలందరూ కడుపు నిండా అన్నం తింటున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఇదీ పేదల సంక్షేమం పట్ల ప్రజా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఉన్న చిత్తశుద్ధి అని అన్నారు.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వకపోగా, ఉన్న రేషన్ కార్డులను తొలగించడంతో పేద ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. రేషన్ కార్డు అంటే ఆహార భద్రతే కాదు, అది పేదవాడి ఆత్మ గౌరవమని నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసి, సన్నబియ్యం అందిస్తూ ప్రజా ప్రభుత్వం పేదవాడి ఆత్మగౌరవాన్ని మరింత పెంచిందని హర్షం వ్యక్తం చేశారు.. అర్హత కలిగి ఉండి ఇంకా రేషన్ కార్డులు రాని వారు ఎవరైనా ఉన్నా, రేషన్ కార్డులలో మార్పులు చేర్పులు చేసుకోవాలన్నా తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.. రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ అని ఇంతటితో ఆగిపోలేదని, ఎవరూ ఆందోళన చెందొద్దని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ కవిత ప్రభాకర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ శీను పటేల్ పుల్కల్ మాజీ సొసైటీ చైర్మన్ వెంకటరెడ్డి , మద్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సౌజన్య రమేష్, బిచ్కుంద తాసిల్దార్ వేణుగోపాల్, మద్నూర్ తాసిల్దార్ ఎండి ముజీబ్, జుక్కల్ తాసిల్దార్ మారుతి, డెలికేట్ విట్టల్ రెడ్డి, జుక్కల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రేషన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## ఆర్ఎంపీల సమస్యల పరిష్కారానికి కృషి



**చట్టం, ముధోల్ :** ఆర్ఎంపీల సమస్యల పరిష్కారానికి తన వంతుగా పాటుపడతానని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. శనివారం బైంసాలోని ఎమ్మెల్యే నివాసంలో బైంసా డివిజన్ కు చెందిన ఆర్ఎంపీలు అంతా వచ్చి తమపై అధికారులు దాడులు ఆపేలా చూడాలని వినతి పత్రం అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీల పట్ల వేధింపు చర్యలకు పాల్పడవద్దని అన్నారు. ఆర్ఎంపీ డాక్టర్ల సైతం ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించకుండా వైద్య సేవలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా త్వరలో జిల్లా అధికార యంత్రాంగం చే ఆర్ఎంపీలకు శిక్షణ తరగతులు ఇప్పిస్తామని, పై అధికారులతో మాట్లాడి ఇస్తానని చెప్పారు. సమావేశంలోనే డి ఎం అండ్ హెచ్ తో ఆయన ఫోన్లో మాట్లాడారు. తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలే తప్ప, ఆర్ఎంపీలు అందర్నీ ఇబ్బంది పెట్టడం సరికాదని సూచించారు. ఆర్ఎంపీల సంఘం బైంసా డివిజన్ అధ్యక్షులు ఆశ మో ల్ల మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్ఎంపీల పట్ల వివక్ష చూపుతుందని అన్నారు. సంవత్సరాల నుండి తమ వృత్తి వైద్య వృత్తి అని ఆర్ఎంపీలపై దాడులు చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల్లో ఆర్ఎంపి డాక్టర్లకి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఆర్ఎంపీ లపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ తడాఖా ఏంటో చూపిస్తామన్నారు. సమావేశంలో నాయకులు, డివిజన్ కు చెందిన ఆర్ఎంపీలు పాల్గొన్నారు. డివిజన్ అధ్యక్షులు మోహన్, జిల్లా కార్యదర్శి పోశెట్టి, జిల్లా గౌరవ సలహాదారు గంగాధర్, మండల అధ్యక్షులు అర్జున్, కుబీర్ మండల అధ్యక్షులు శంకర్, తానూర్ మండల అధ్యక్షులు ప్రవీణ్, లోకేశ్వర్ అధ్యక్షులు గంగాధర్, కుంటాల అధ్యక్షుడు నవీన్, ముధోల్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పలు బాధిత కుటుంబాలకు పటేల్ పరామర్శ



**చట్టం తానూర్ :** నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని ఆయా గ్రామాల లో శనివారం బాధిత కుటుంబ సభ్యులకు స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పరామర్శించారు. తానూర్ మండల కేంద్రానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు జాదవ్ శివాజీ పటేల్ తండ్రి పోతాజీ రావు పటేల్ పాంగ్రి పండరి తండ్రి పాంగ్రి పాపన్న ఇటీవలే అస్వస్థతకు గురైన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ యోగక్షేమలు తెలుసుకొని బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ మీ కుటుంబానికి ఎలాంటి సమస్యలు వచ్చిన మీ వెంట నేనుంటా అంటూ మన ధైర్యాన్ని అందించి ఎలాంటి దిగులు చెందకూడదని ప్రకృతిలో ఇలాంటి సంఘటనలు సహజమని వారికి ధైర్యాన్ని అందించారు అనంతరం పరామర్శించడం జరిగింది. నేరుగా ఎమ్మెల్యే రామారావు పటేల్ వడ్గాగావ్ గ్రామానికి చెందిన కదం మారుతీ పటేల్ మాజీ ఉప సర్పంచ్ ఆత్మరామ్ మనువడుఇటీవలే అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారు. జేవ్ల B గ్రామానికి చెందిన వార్లే నాగరావు కుమారుడు, కోడలు అనారోగ్యం కారణంగా మృతి చెందారు. బైంసా పట్టణంలోని కోర్వగల్లి కి చెందిన సందుల సుదర్శన్ ఇటీవలే అస్వస్థతకు గురై తుది శ్వాస విడిచారు. గ్రామలలో పలు బాధిత కుటుంబాలను కలిసి పరామర్శించిన ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ వీరి వెంట బాధిత కుటుంబ సభ్యులు భారతీయ జనతా పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## కామారెడ్డి జిల్లాలోనే వేగంగా నిర్మాణం పూర్తి అయిన ఇందిరమ్మ గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**చట్టం జుక్కల్:** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలం బంగారు పల్లి గ్రామంలో గంగవ్వ అనే లబ్ధిదారురాలు యొక్క ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభోత్సవ వేడుకలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు. ఇది నియోజకవర్గంలోనే కాదు కామారెడ్డి జిల్లాలోనే వేగంగా నిర్మాణం పూర్తయ్యి గృహప్రవేశం జరుపుకున్న మొదటి ఇందిరమ్మ ఇళ్లు కావడం విశేషం గత బీఆర్ఎస్ పాలనలో జుక్కల్ నియోజకవర్గానికి ఒక్క డబుల్ బెడ్రూమ్ ఇళ్లు రాలేదని బాధ, ఆవేదనతో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఇందిరమ్మ ఇళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించారు.. సాధ్యమైనంత వరకు నియోజకవర్గానికి ఎక్కువ ఇండ్లు మంజూరు చేయించాలని పట్టుదలతో పని చేస్తూ వచ్చారు. ఎమ్మెల్యే కృషి, పట్టుదల వల్లే జిల్లాలోనే మొదటి ఇందిరమ్మ ఇళ్లు బంగారు పల్లిలో పూర్తి అయింది ప్రభుత్వం ప్రతీ సోమవారం ఇందిరమ్మ ఇళ్లకు వెంట వెంటనే బిల్లులు విడుదల చేయడంతో నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జుక్కల్ నియోజకవర్గంలో ఒక్క గుడిసె కూడా ఉండకూడదని,పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి ఇండ్లు కట్టించే బాధ్యత తనదేనని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్లతో పేదవాడి సొంతింటి కల సాకారం చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ఎంపీడీవో శ్రీనివాస్ తాసిల్దార్ మారుతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయి గౌడ్, రమేష్ దేశాయ్, జుక్కల్ మండల్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు సతీష్ పటేల్, సాయి పటేల్, గంగు నాయక్, శివానంద్ జుక్కల్ మాజీ సర్పంచ్ రాములు సెట్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వేతనాలు లేక ఇబ్బందుల్లో ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది



**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా కేంద్రంతో పాటు ఆయా మండలాలకు చెందిన ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో పనిచేస్తున్న క్షేత్రస్థాయికులు టెక్నికల్ అసిస్టెంట్ సిబ్బంది తదితరులు గత నాలుగు నెలల నుండి వేతనాలు లేక ఇబ్బంది పడుతున్నారు ఈ నేపథ్యంలో బాసర నూతన ఎంపీడీవో దేవేందర్ రెడ్డి కి ప్రత్యేక వినతి పత్రాన్ని అందజేసిన ఎన్ఆర్ఐజీఎస్ సిబ్బంది అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత నాలుగు నెలల నుండి వేతనాలు లేక ఇంట్లో పిల్లల చదువులే కాకుండా మౌలిక వసతులు సరుకులు లేక ఇబ్బంది పడుతున్నామని పని భారం ఎక్కువ ఉన్న వేతనాలు తక్కువ ఉన్న కానీ పని చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగు నెలల నుండి మా వేతనాలు వేయకపోవడంతో చాలా బాధాకరంగా ఉందని పూట గడవాలంటే పుట్టెడు బాకులు తెచ్చిన కానీ తీరడం లేదని ముందే వర్షాలు లేక కర్షకాలం ఏర్పడినప్పటికీ పనులు మాత్రం ప్రతిరోజు ఉపాధి హామీ కూలీలతో నిత్యం విధి నిర్వహణలో భాగంగా చేస్తున్నామని ఇప్పటికైనా ఉన్నతాధికారులు జిల్లా అధికార యంత్రాంగం రాష్ట్ర మంత్రి ప్రత్యేక మా కష్టాలను చూసి స్పందించాలని కోరుతూ తమ తమ ప్రత్యేక ఆవేదనలను తెలియజేశారు. బాసర ఎంపీడీవో కు వినతి పత్రం అందజేస్తున్న వారిలో ఏపీఓ సదానంద చారి, సాంకేతిక సహాయ నిపుణులు రావుల రాజు, క్షేత్రస్థాయికులు మండల అధ్యక్షులు రాములు, జనార్ధన్, విటల్, గణేష్, అవదుత్ పటేల్ తదితరులు ఉన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యం వహించిన వైద్యులపై ఎమ్మెల్యే ఆగ్రహం



**చట్టం, బైంసా:** నిర్మల్ జిల్లా బైంసా పట్టణంలోని స్థానిక ఎస్ ఎస్ కాటన్ జిన్నింగ్ మిల్లులు బిజెపి కార్యాలయం ఎమ్మెల్యే స్వగృహంలో శనివారం కార్యకర్తలతో కలిసి సమావేశం నిర్వహించగా తానూర్ మండలంలో ఆసుపత్రిలో విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న వైద్యులపై చర్యలు తీసుకోవాలని తెలుపగా అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... సమయపాలన పాటించకుండా రోగులకు వైద్యసేవలు అందించే విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ వైద్యులకు సిబ్బందికి హెచ్చరించారు. తానూర్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య ఆసుపత్రిని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విధి నిర్వహణలో ఉండాల్సి డాక్టర్లు విధులకు హాజరుకాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డిఎండిహెచ్ఓ అధికారి కు నేరుగా చరవాణి ద్వారా మాట్లాడిన ఎమ్మెల్యే డ్యూటీకీ హాజరుకాని డాక్టర్లకు హెచ్చరిక జారీ చేయాలని, క్యాంపు కార్యాలయానికి వచ్చి తనను కలవాలని ఆదేశించారు. వైద్యసేవల్లో నిర్లక్ష్యం వహించి పేద రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడితే సహించేది లేదన్నారు. తొమ్మిది గంటల సమయంలో వార్డులు శుభ్రం చేస్తున్న సిబ్బందిని నిలదీశారు. ఆసుపత్రిలో ఓపీ ప్రారంభమైన తర్వాత ఆసుపత్రిని శుభ్రం చేస్తారా అని శానిటేషన్ సిబ్బందిని ప్రశ్నించారు. ఉదయం 7 గంటలలోపే అన్ని వార్డులను, ఆసుపత్రి ఆవరణాన్ని శుభ్రంగా ఉంచాలని. ప్రజలకు పరిసరాల పరిశుభ్రత ఉంచాలని మీరే చెబుతున్న కానీ ఆసుపత్రిలో మాత్రం అపరిశుభ్రత నిలువెత్తుగా కనబడుతుంది అని ఆగ్రహం వ్యక్తం చేశారు పరిశుభ్రత పాటించకుంటే చర్యలు తప్పవని అన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా వైద్య సేవలందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుంటే వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. ఆసుప త్రిలోని వైద్యసేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. ఇకపై రోగులకు చికిత్స అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించబోమన్నారు. వీరి వెంట ఆసుపత్రి సిబ్బందితోపాటు మండలానికి చెందిన ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు ఉన్నారు.

## రైతులు నిర్భయంగా ఆయిల్ పాం పంటను వేసుకోవచ్చు



**చట్టం, నిర్మల్ ప్రతినిధి:** నిర్మల్ జిల్లా లోని రైతుసోదరులు ఆయిల్ పాం పంట ను నిర్భయంగా సాగు చేసుకోవచ్చని, నిర్మల్ జిల్లా కలెక్టర్ శనివారం తమ సాంబారులో రైతులను ఉద్దేశించి ఒక ప్రకటన జారీ చేశారు. వరి పంటకు ప్రత్యన్మయంగా ఆయిల్ పాం పంటను సాగు చేసినట్లైతే గెలల కొనుగోలుకు ప్రభుత్వము భరోసా ఇస్తుంది. రైతులకు గిట్టుబాటు ధర ను అందించడం జరుగుతుందని ఆమె అన్నారు. ప్రకృతి వైపరిత్యాలు కోతుల బెడదను తట్టుకొని నిలబడి గెలల దిగుబడిని ఇచ్చే ఏకైక పంట ఆయిల్ పాం. ఒక్క సారి నాటితే దాదాపు 35 సంవత్సరాల వరకు నిరంతర ఆదాయం ఇస్తుంది. ఉన్నారు నాటిన 36 నెలల తర్వాత ప్రతి 15 రోజుల కు ఒకసారి గెలలు కోతకు వస్తాయి. కాబట్టి రైతులందరూ ఎటువంటి సందేహాలు లేకుండా ఆయిల్ పాం పంటను సాగు చేయాలనీ కోరుచున్నాము. చిన్న, సన్న కారు రైతులందరు జాబ్ కార్డు ఉన్నట్లయితే ఉపాది హామీ పథకం ద్వారా పూర్తి ఉచితంగా 3 సంవత్సరాలు ఆయిల్ పాం పంట సాగు చేసుకోడానికి అన్ని రకాల రాయితీ లు కల్పిస్తామని జిల్లా కలెక్టర్ గారు సూచించారు. ఉద్యాన శాఖా ద్వారా ఆయిల్ పాం పంట సాగునుప్రోత్సహించేందుకు ప్రభుత్వము 4 సం. ల వరకు ఎకరానికి రూ. 4200/ లుపంట యాజమాన్యపు ఖర్చులు ఎరువుల ఖర్చు ను రైతులకు అందిస్తుంది. ఆయిల్ పాం పంట కు డ్రిప్ పరికారాలను రాయితీ పై (SC, ST లకు 100% BC, చిన్న, సన్న కారు రైతులకు 90%, ఇతర రైతులకు 80% రాయితీ అందించడం జరుగుతుంది. జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలు రైతులకు తెలిపారు.

## ఓని బాసర గన్నోర సురెల్లి రోడ్డుకు మ్మరమ్మత్తులు



**చట్టం, ముధోల్ :** ఇటీవల చట్టం దినపత్రికలో వెలువడిన రోడ్డులకు మహార్దశ ఎప్పుడు అని శీర్షిక వెలువడగా దానికి స్పందించిన స్థానిక ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ప్రస్తుతం గ్రావెల్ రోడ్డు మరమ్మత్తులు పనులను చేపడుతున్నారు. నిర్మల్ జిల్లా ముధోల్ మండలం గన్నోర గ్రామం నుండి సురెల్లి గ్రామం వరకు వెయిట్ మిషన్ ద్వారా కంకర సిమెంట్ తో రోడ్డు మరమ్మత్తు పనులు చేపడుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ చొరువాతో ఇప్పటికే గన్నోర గ్రామం నుండి సురెల్లి వరకు తమ సొంత నిధులతో అక్కడక్కడ గుంతలు ఉన్నచోట ముందుగా మట్టి మూలంతో పూడ్చివేసి అనంతరం గట్టి బందు బస్తుగా సిమెంట్ కంకరతో ప్యాకేజీలు చేస్తున్నారు. అంతేకాకుండా బాసర మండలం నుండి ఓని గ్రామం వరకు దాదాపు మూడు కిలోమీటర్ల మేర గుంతలు ఉన్న చోట భారీ జెసిపి తో మొత్తం రోడ్డును ఉన్న బ్యాటీ తొలగించి నూతనంగా బందోబస్తు గ్రావెల్ చేస్తున్నారు దీనితో వర్షాకాలంలో ఇబ్బంది పడుతున్న వాహనదారులు రైతులు తమ తమ పనులను నిమిత్తం సుమారు 15 గ్రామాల నుండి బాసర కు వైద్య విద్య రైతులు తమ తమ పనుల కోసం బ్యాంకు రెవెన్యూ కార్యాలయం కొరకు వెళుతుండగా గుంతలు పడి గాయాలకు పాలైన విధితమే ప్రస్తుతం గ్రావెల్ పనులను చూసి ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నారు. ఇదివరకే ఓని నుండి బాసర గ్రామం వరకు రెండు కోట్ల 60 లక్షల నిధులతో కూడిన రోడ్డు నిర్మాణ పనులు మంజూరు కాగా కొంత జాతకం జరిగిన నేపథ్యంలో అప్పటివరకు రోడ్డు మార్గాన వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రస్తుతం గ్రావెల్ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే చట్టం దినపత్రిక ద్వారా ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## 27న జగిత్యాలలో వికలాంగుల ఆసరా పింఛన్ల సదస్సు – పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాక



**చట్టం, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈ నెల 27న వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళల ఆసరా పింఛన్ల పెంపు కోసం సన్నాహక సదస్సు జరగనుంది. ఈ సదస్సులో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో జగిత్యాలలో దివ్యాంగుల జిల్లా అధ్యక్షత్వంలో దివ్యాంగుల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు, ఉమ్మడి కరీంనగర్ ఇంచార్జ్ గోపాల్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సదస్సులో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షుడిగా లంక దాసరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా అజ్గర్ అహ్మద్ ఖాన్, సామల ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా గౌలిశెట్టి చంద్రశేఖర్ ఎన్నికయ్యారు. నియోజకవర్గం అధ్యక్షుడిగా గుడిసెల గంగాధర్, మండల అధ్యక్షుడిగా సంజీవ్, పట్టణ ఇంచార్జిలుగా నక్క లక్ష్మణ్, సంగెపు ముత్తు, ధర్మపురి మండల ఇంచార్జిగా జక్కుల మల్లేశం బాధ్యతలు స్వీకరించారు. మహిళా విభాగం రాష్ట్ర నాయకురాలిగా నిగారపు కాంతక్కు, మసప జిల్లా అధ్యక్షుడిగా బెజ్జం సతీష్, జిల్లా అధికార ప్రతినిధిగా బోనగిరి కిషన్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా చెట్పెల్లి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా మొకినాపెల్లి సతీష్, నియోజకవర్గ ఇన్చార్జిగా చిర్ర లక్ష్మణ్, నక్క సతీష్ బాధ్యతలు స్వీకరించారు.

## మీసేవ సెంటర్లు అధిక ఫీజు వసూలు చేస్తే చట్టరీత్యా చర్యలు



**చట్టం ప్రతినిధి కామారెడ్డి:** సేవ సెంటర్లు ప్రభుత్వం నిర్దేశించిన సేవలను, ధరల పట్టిక ప్రకారం మాత్రమే సేవలు అందించాలని ఆర్డీఓ రాజేంద్రకుమార్ స్పష్టం చేశారు. నిజామాబాద్ నగరంలోని న్యూ అంబేద్కర్ భవన్లో నిజామాబాద్ ఉత్తర, దక్షిణ మండల పరిధిలోనికి వచ్చే మీసేవ కేంద్ర నిర్వాహకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నిజామాబాద్ రెవెన్యూ డివిజన్ అధికారి రాజేందర్ హాజరయ్యారు. ఈ సమావేశం నిజామాబాద్ ఉత్తర తహసిల్దార్ బి.విజయ కాంత్ రావ్, దక్షిణ తాసిల్దార్ జె బాలరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ రాజేంద్రకుమార్ మాట్లాడుతూ జిల్లా అదనంగా రుసుము స్వీకరించినట్టు ఫిర్యాదు వస్తే వారి పైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. దరఖాస్తు స్వీకరించే సమయంలో అన్ని దస్తావేజులను, ధృవపత్రాలను పరిశీలించి అప్లోడ్ చేయాలని తెలిపారు. రేషన్ కార్డుల జారీకి మధ్యవర్తులు ఎవరైనా ఉంటె వారిపైన కేసు నమోదు చేయబడునని తెలిపారు. జాగ్రత్త వహించి ఇలాంటి తప్పిదాలు ఫిర్యాదు లేకుండా ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో నిజాంబాద్ ఉత్తర, దక్షిణ మండల మీసేవ ఆపరేటర్లు యాజమాన్యాలు పాల్గొన్నారు.

## జడ్పీ పీఠాన్ని బీజేపీ కైవసం చేసుకోవాలి



**చట్టం ప్రతినిధి కామారెడ్డి:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లా పరిషత్ ఛైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు. ఇందుకోసం కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని సూచించారు. జిల్లా బీజేపీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ఎన్నికల కార్యశాలలో ఆయన పాల్గొన్నారు. స్థానిక సంస్థల్లోనూ సత్తా చాటాలి ఈ సందర్భంగా కాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిఒక్కరూ పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు. ఇద్దరు సీఎంలను ఓడించి వెంకట రమణారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించిన చరిత్ర కామారెడ్డి ప్రజలదని గుర్తు చేశారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీజేపీ పోటీకి సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ బీబీపాటిల్ , మాజీ ఎమ్మెల్యే అరుణతార, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణాల లక్ష్మారెడ్డి, రంజిత్ మోహన్, పైలా కృష్ణారెడ్డి, మర్రి రాంరెడ్డి, నాయకులు పైడి ఎల్లారెడ్డి, నరేందర్ రెడ్డి, రవీందర్ రావు, విపుల్, మండల అధ్యక్షులు, స్థానిక సంస్థల ఎన్నికల మండల కన్వీనర్లు, ప్రభారీలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలుగా మారిన నిర్మల్ జిల్లా కలెక్టర్



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** నిర్మల్ జిల్లా మామడ మండలంలోని కొరటికల్ గ్రామ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పలు అంశాలను ఆమె స్వయంగా పరిశీలించారు. ముందుగా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో అక్షరాలు, పదాలు చదివించారు. ఆపై హైస్కూల్ తరగతులను సందర్శించి, పదవ తరగతి విద్యార్థులకు పాఠాలు బోధించి, పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి, వారి విషయావగహన పరీక్షించారు. బోర్డు పరీక్షలకు ఇప్పటి నుంచే స్పష్టమైన ప్రణాళికతో చదివి విజయం సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థికి నోట్ బుక్స్, యూనిఫాంలు తప్పనిసరిగా ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వంట గదిని పరిశీలించి, వంట మనుషుల అనుభవం, భోజన మెనూ వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు శుచి, శుభ్రతలతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కలెక్టర్, అదనపు కలెక్టర్ లు స్వయంగా భోజనం వడ్డించారు. తర్వాత చిన్నారులతో కలిసి కూర్చొని ముచ్చటిస్తూ మధ్యాహ్న భోజనం తిన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు. నీరు పోసిన కలెక్టర్, ప్రతి మొక్కను సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు, మండల ప్రత్యేక అధికారి రాజనర్సయ్య, తహసీల్దార్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లాలో వాగులో చిక్కుకున్న ఐదుగురు యువకులు



**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం అమర్ల బండ శివారులోని వాగులో శనివారం ఐదుగురు యువకులు చిక్కుకున్నారు. వ్యవసాయ పని ముగించుకొని తిరిగి వచ్చే సమయానికి భారీ వర్షం పడడంతో వాగు మధ్యలోనే చిక్కుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. అమర్ల బండ గ్రామానికి చెందిన ఐదుగురు యువకులు . ట్రాక్టర్ సహాయంతో ఒడ్డుకు చేర్చారు. దీనివల్ల ఐదు యువకులు పెను ప్రమాదం నుంచి బయటకొచ్చారు.

## మోస్రా పెద్ద చెరువు తూము మరమ్మతులకు స్పందించిన ఇరిగేషన్ శాఖ



**చట్టం మోస్రా :** నిజామాబాద్ జిల్లా మోస్రా మండల కేంద్రంలోని మోస్రా పెద్ద చెరువు తూము సంబంధించి ఇటీవల జరిగిన మరమ్మత్తుల కారణంగా రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను గుర్తించిన రైతులు సంబంధిత ఇరిగేషన్ శాఖ ఏఈకి సమాచారం ఇచ్చారు. రైతుల విజ్ఞప్తి పై వెంటనే స్పందించిన ఇరిగేషన్ అధికారులు సిబ్బందిని పంపించి తూము మరమ్మతులను ప్రారంభించారు. చెరువుకింద ఉన్న భూముల్లో సాగు చేసే రైతులు, కాలువల ద్వారా సాగునీరు పొందే వారు ఈ చర్యపై సంతృప్తి వ్యక్తం చేశారు. సమస్యపై తక్షణమే స్పందించిన ఏఈకి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోస్రా గ్రామ వీడీసీ అధ్యక్షుడు బిల్లాపోతు రెడ్డి, మండల కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు షేక్ ఇంతియాజ్, సీనియర్ నాయకులు బిల్లా రాజశేఖర్ రెడ్డి, సైనాపురం నరసారెడ్డి, ఎర్రగొల్ల గంగప్రసాద్ తో పాటు రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడే "మహంకాళి" అమ్మవారి జాతర



**చట్టం రామాయంపేట:** నమ్మినవారికి కొంగు బంగారం గా విరాజిల్లుతున్న రామాయంపేటలో వెలసిన మహంకాళి అమ్మవారు. సంతానం లేని వారికి సంతానం ప్రాప్తి, ఎటువంటి కోరికలైనా ఆమె వద్దకు వెళ్లి చెప్తుంటే అట్టే తీరిపోతాయని ప్రగాఢంగా విశ్వసిస్తారు రామాయపేట ప్రాంత వాసులు. రామాయంపేటలో దుర్గమ్మ బస్తివాసులు, సగర బస్తివాసులు చాలా ఘనంగా పండగ నిర్వహిస్తారు. మిగతా కులాల వారు బోనం సమర్పించడం ఆనవాయితీ, సగర బస్తి వాసులు ప్రత్యేక తొట్టెల ఊరేగింపుగా తీసుకురావడం అమ్మవారికి సమర్పించడం వారి వంతు అయితే, దుర్గమ్మ బస్తివాసులు ఫలహారం బండి గొర్రె పొట్టేళ్లతో చాలా ఘనంగా పోతరాజులతో ఊరేగింపుగా చేయడం ఆనవాయితీ, కొటారు బండ్లు, పోతురాజులు లతో ఘనంగా వేడుకగా రేపు అనగా ఆదివారం ఉదయం మొదలుకొని సాయంత్రం దాకా అమ్మవారికి సమర్పణ జరుగుతుంది.

## ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు 100%ఫీజు రాయితీ కల్పించాలి



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు 100% ఫీజు రాయితీ కల్పించాలని కోరుతూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) ఐజేయూ నిర్మల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొండూరు రవీందర్, వెంకగారి భూమయ్య ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారికి శనివారం (డీఈఓ) లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ... అనేక మంది వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఆర్థిక సవాళ్లను కమిటీ హైలైట్ చేసింది. వారి పిల్లల విద్యకు మద్దతు ఇవ్వాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. జర్నలిస్టుల పిల్లలకు పూర్తి ఫీజు మినహాయింపు ఇవ్వాలని ప్రైవేట్ విద్యా సంస్థలకు ఆదేశాలు జారీ చేయాలని అధికారులను కోరారు. ఈ చర్య జర్నలిస్టులపై భారాన్ని గణనీయంగా తగ్గిస్తుందని, వారి పిల్లలు ఆర్థిక ఇబ్బందులు లేకుండా నాణ్యమైన విద్యను పొందేందుకు వీలు కల్పిస్తుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, డీఈఓ తమ విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలించి, జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో రాయితీని అమలు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుమ్ముల అశోక్, జల్దా మనోజ్, సంయుక్త కార్యదర్శి సట్ల హనుమన్లు, జిల్లా సభ్యులు డిఎస్ మధు, రామచందర్, ప్రసాద్,కే. రమణ తదితరులు పాల్గొన్నారు.

## నిర్ణీత గడువులోగా సీఎంఆర్ డెలివరీ చేయాలి : కలెక్టర్



**చట్టం మెదక్ ప్రతినిధి :** రబీ 202324 సీఎంఆర్ డెలివరీలో శీతకాలం తీరాల్సిన పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. నర్సాపూర్‌లోని సాయి కృష్ణ రైస్ మిల్లో నిర్వహించిన పరిశీలనలో కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానందం, అసిస్టెంట్ సివిల్ సప్లై ఆఫీసర్ ఎం.డి. అబ్దుల్ నిసార్‌తో కలిసి మిల్లింగ్ ప్రగతిని పరిశీలించారు. రబీ 202324 సీజన్‌లో జిల్లాలోని 67 మిల్లులకు మొత్తం 2,52,013 మెట్రిక్ టన్నుల ధాన్యం కేటాయించగా, ఇప్పటివరకు 1,70,791 మెట్రిక్ టన్నుల బియ్యానికి గాను 1,64,826 మెట్రిక్ టన్నులు (96.51%) మిల్లింగ్ పూర్తయింది. ఇంకా 5,965 మెట్రిక్ టన్నుల బియ్యం డెలివరీ పెండింగ్‌లో ఉంది. మిల్లర్లు నిర్ణీత గడువైన జూలై 27, 2025లోపు పూర్తిగా డెలివరీ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. తగిన సమయానికి పంపిణీ చేయకపోతే సంబంధిత మిల్లులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చివరగా, మిల్ల యజమానులు, పౌరసరఫరాల అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేసి, మిగిలిన ధాన్యాన్ని వెంటనే డెలివరీ చేయాలన్నారు.

## జూలై 21 బోనాల పండుగ సెలవు – ప్రజావాణి కార్యక్రమం రద్దు



**చట్టం మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లాలో జూలై 21 సోమవారం బోనాల పండుగను పురస్కరించుకుని ప్రభుత్వం సెలవు ప్రకటించింది. ఈ నేపథ్యంలో అదే రోజున కలెక్టరేట్‌లో జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమం రద్దు అయిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ప్రభుత్వ సెలవు దినంగా ఉండటంతో ప్రభుత్వ కార్యాలయాలు పనిచేయవు. అధికారులు అందుబాటులో ఉండరని స్పష్టం చేశారు. ప్రజావాణి కార్యక్రమం జూలై 28 సోమవారం యధావిధిగా కలెక్టరేట్‌లో నిర్వహించబడుతుందని తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి జూలై 21న కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని సూచించారు.

## 32వేల విలువగల వీధిలైట్ల బహుకరణ



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని మొట్లపల్లి గ్రామ అభివృద్ధిలో భాగంగా సుమారు 32 వేల రూపాయల విలువగల వీధిలైట్లను గ్రామ తాజా మాజీ సర్పంచ్ నరారి పద్మ వెంకటరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ గూడూరు రఘుపతి రెడ్డి, పుర ప్రముఖుల అభ్యర్థన మేరకు మొట్లపల్లి గ్రామానికి చెందిన బజ్జూరు వెంకటేశ్వర్లు (వెటర్నరీ డాక్టర్) శనివారం అందించారు. గతంలో గ్రామంలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం సుమారు మూడు లక్షల రూపాయల వ్యయంతో అదనపు గదిని నిర్మించాడు. గత రెండు రోజుల క్రితం గ్రామస్తుల అభ్యర్థన మేరకు గ్రామంలోని వీధిలైట్లను శనివారం బహుమతిగా అందించాడు. మొట్లపల్లి గ్రామంలో జన్మించిన డాక్టర్ బజ్జూరి వెంకటేశ్వర్లు హైదరాబాదులో స్థిరపడి గ్రామంమీద ఉన్న మమకారంతో గ్రామా అభివృద్ధి కోసం పాటుపడుతున్న డాక్టర్ బజ్జూరి వెంకటేశ్వర్లు ను పలువురు గ్రామస్తులు అభినందించారు.

## బాధిత కుటుంబ సభ్యుల పరామర్శ



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మెట్ పల్లి మండలం వెంపేట గ్రామానికి చెందిన వ్యక్తి పట్కూరి రాజారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తో కలిసి పరామర్శించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం మేట్ పల్లి పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ రాణవేణి సత్యనారాయణ న అనారోగ్య సమస్యతో బాధపడుతుండగా వారిని కూడా పరామర్శించిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఇట్టి పరామర్శలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సాగునీరు అందించాలని బీజేపీ వినతి



**చట్టం నవీపేట్:** వరి పంటకు సాగునీరు అందించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నవీపేట్ తహసిల్దార్ వెంకటరమణకు శనివారం వినతి పత్రం అందజేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు ద్యాగాసరిన్ మాట్లాడుతూ, మండలంలోని 70 శాతం గ్రామాల రైతులు డీ 50 కాల్వపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారని తెలిపారు. సకాలంలో వర్షాలు పడకపోవడంతో వరి పంటలు ఎండిపోతున్నాయని, రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. నిజాంపూర్ లిఫ్ట్ ఇరిగేషన్‌కు చెందిన 250 కేవీఏ ఆర్ ట్రాన్స్ఫార్మర్ దొంగిలించబడిన ఘటన వల్ల బినోలనాగళేశ్వర్‌నిజాంపూర్ పరిధిలోని సుమారు 1600 ఎకరాల వరి పంట నష్టపోవచ్చని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే, అధికారులు తక్షణమే స్పందించి ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని, డీ50 కాల్వ ద్వారా సాగునీరు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు భోజన్న, ప్రధాన కార్యదర్శులు మంత్రి రాజేందర్ గౌడ్, భూషణ్, యువ మోర్చా ఉపాధ్యక్షుడు పిల్లి శ్రీకాంత్, మండల ఉపాధ్యక్షుడు కారే గంగాధర్, నాయకులు ఆనంద్, శ్రీనివాస్ గౌడ్, గణేష్, ప్రవీణ్, మోర్చా అధ్యక్షుడు రాము, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో యువకుడి మృతి



**చట్టం శంకరపట్నం :** శంకరపట్నం మండలం వంకాయగూడెం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. శనివారం విద్యుత్ షాక్‌తో మూల రాకేష్ మృతి చెందాడు. ఈ ఘటన వివరాలు తెలిసిన ఎస్ఐ శేఖర్ రెడ్డి, వివరాల ప్రకారం, వంకాయగూడెం గ్రామానికి చెందిన మూల రాకేష్(28) తన ఇంటి గోడను తాకి నిలబడి ఉన్నాడు. అదే సమయంలో, ఇంటి రేకుల షెడ్డుపై ఉన్న సర్వీస్ వైర్ నుండి విద్యుత్ గోడకు ప్రవహించడంతో ప్రమాదవశాత్తు ఈ సంఘటన జరిగిందని రాకేష్ భార్య, మూల లావణ్య, ఈ ఘటనపై పోలీసులకు దరఖాస్తు చేశారు. ఈ దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శేఖర్ రెడ్డి వెల్లడించారు..ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## మున్సిపల్ కార్మికులకు పనిముట్లు పంపిణీ



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట జిల్లాలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కార్మికులకు పనిముట్లు అందజేసిన మున్సిపల్ చైర్ పర్సన్ కడవెరుగు మంజుల రాజనర్సు, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు. మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ కార్మికులకు పనిముట్లు ఉంటేనే పనిలో వారికి ఒక ఆయుధం, ఆయుధం అంటేనే పనిముట్లు ఏదైనా గుంత తీయాలన్నా గడ్డపార ,పారా ,తట్ట. అలాగే గడ్డి పొయ్యాలన్న కొడవలి , ఇలా ఏ పనికి అయినా పనిముట్లు చాలా ముఖ్యం. చదువుకోడానికి విద్యార్థులకు రాయడానికి పలక, బలపం , కాపీ, పెన్ను ఎంత ముఖ్యమో కార్మికులకు పనిముట్లు అంతే ముఖ్యం. పనిలో మున్సిపల్ కార్మికులకు పనిముట్లు ఉంటేనే పని తొందరగా జరుగుతుంది కాబట్టి పనిముట్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎడ్ల అరవింద్ రెడ్డి తాడూరు సాయి తదితరులు పాల్గొన్నారు.

## పలువురి ఆత్మీయులను పరామర్శించిన మాజీ డిసిసిబి చైర్మన్



**చట్టం న్యూస్ మోస్రా వర్ని :** నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలో వర్ని మండల్ లోని పలువురు ఆత్మీయుల కుటుంబసభ్యులను నియోజక వర్గ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులతో కలిసి పరామర్శించిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్,బాన్సువాడ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోచారం భాస్కర్ రెడ్డి వర్ని మండలం కోకల్ దాస్ తండా మాజీ సర్పంచ్ బర్యా నాయక్ గత కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈరోజు వారి ఇంటికి వెళ్లి బర్యా నాయక్ ని పరామర్శించారు. బాన్సువాడ మండలం హన్మాజీపేట మాజీ ఉప సర్పంచ్ రంగరి సాయిరాం తల్లి నరసవ్వ కొన్ని రోజుల క్రితం మృతి చెందారు ఈరోజు వారి ఇంటికి వెళ్లి పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం చెప్పారు. హన్మాజీపేట్ మాజీ సర్పంచ్ బాలయ్య గత వారం రోజుల క్రితం కంటి ఆపరేషన్ చేసుకున్నారు. ఈరోజు వారి ఇంటికి వెళ్లి బాలయ్యని పరామర్శించారు. బాన్సువాడ మండలం సంగోజిపేట్ గ్రామస్థులు నాగభూషణం తల్లి పెంటవ్వ కొన్ని రోజుల క్రితం మృతి చెందారు, ఈరోజు నాగభూషణం ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి మనోధైర్యం చెప్పారు వారి వెంట నాయకులు అభిమానులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ల వల్ల జరుగుతున్న అనేక ప్రమాదాలు

- రోడ్డు నియమావళి భద్రతలు పాటించకుంటే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు
- స్కూల్ బస్సులు ఫిట్నెస్ లేకుంటే వాటిని సీజ్ చేస్తున్నాము
- ఇసుక ట్రాక్టర్ల పై టార్పిన్ కట్టకుంటే కఠిన చర్యలు తీసుకుంటున్నాం
- కంటైనర్ల రాకపోకలపై ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ చేస్తున్నాము
- రామగుండం మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంతోష్ రెడ్డి స్పష్టీకరణ



**చట్టం రామగుండం :** రామగుండం అంతర్గాం పాలకుర్తి రామగుండం కార్పొరేషన్ పరిధి వరకు విస్తరించబడి ఏర్పడిన రామగుండం మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ పరిధిలో కొనసాగుతున్న వాహనాలు పాఠశాల బస్సులు కంటైనర్లు ఇతర వాహనాల కట్టుదిట్టాలపై రామగుండం మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంతోష్ రెడ్డి మాట్లాడారు. ప్రధానంగా రాజీవ్ రహదారి విస్తరించబడి ఉన్న మా పరిధిలో ఓవర్ లోడ్ తో వెళుతున్న వాహనాలు కానీ కంటైనర్ వాహనాల తీరుపై ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్ల రాకపోకలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ట్రాఫిక్ చట్టాలకు విరుద్ధంగా ఎవరు వ్యవహరించిన తగిన చర్యలు కఠిన శిక్షలు తీసుకుంటున్నామని సంతోష్ రెడ్డి తెలిపారు. ఓవర్ లోడ్ తో వెళుతున్న వాహనాలను చట్ట వ్యతిరేకంగా ఓవర్ లోడ్ కలిగి ఉంటే ఇప్పటివరకు 60 నుండి 70 వాహనాలు ను పట్టుకొని సంబంధిత శిక్షలు వేశామన్నారు. మా పరిధిలో ఉండే పాఠశాల బస్సులలో వాటి యొక్క ఫిట్నెస్సు ఎప్పటికప్పుడు మా సిబ్బంది మేము తనిఖీ చేస్తున్నామని ఆయా పాఠశాలల కళాశాలల యాజమాన్యాలు కూడా పూర్తిగా సహకరిస్తున్నారని ఫిట్నెస్ లేకుండా దొంగచాటుగా తిరిగే వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఒక ఐదు వాహనాలు ఫిట్నెస్ లేకుండా తిరుగుతున్నాయని సమాచారం రావడంతో పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ చేశామని పట్టుకొని స్క్రాప్ క్రింద డిపోకు పంపించి ఏర్పాటు కూడా చేస్తున్నామన్నారు. ఇప్పటివరకు కొన్ని బస్సులకు ఫిట్నెస్ లేకుంటే వాటిని డిపోలో పెట్టడంతో ఆయా యాజమాన్యాలు వెళ్లి బస్సులకు ఫైన్ కట్టుకొని ఫిట్నెస్ చేయించుకొని కూడా రావడం జరిగిందని తెలిపారు. ఇక రోడ్డుపై తిరిగే కార్లు వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, హెవీ స్పీడ్ వెళ్లిన, కంట్రోల్ తప్పిపోయిన వారిపై కూడా ప్రత్యేక దృష్టి సారించామని ఇప్పటివరకు కొందరికి ఫైన్ కూడా వేయడం జరిగిందన్నారు. ఆటోలు ఎక్కువగా ఉండే ఈ ప్రాంతంలో అందులో కూడా హెవీగా ప్యాసింజర్ తీసుకెళ్లిన అధిక స్పీడ్ నడిపించిన వెంటనే వారికి ఫైన్ వేసి కంట్రోల్ చేయడంలో పూర్తిస్థాయిలో సక్సెస్ అయినామని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు డ్రంక్ అండ్ డ్రైవ్ లో గాని,అదుపుతప్పి పడిపోయేటువంటి స్పీడ్ లో వెళ్తున్నప్పుడు గానీ, త్రీ రైడర్ చేస్తున్నప్పుడు గాని కనుగొని వెంటనే కంట్రోల్ చేయడం జరుగుతుందని కొన్ని విషయాల్లో స్థానిక పోలీసుల యొక్క సహకారం కూడా తీసుకొని డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో వారి సహకారం కూడా తీసుకుంటున్నామని ఇప్పటి వరకు చాలా ఈ విషయాల్లో ద్విచక్ర వాహందారులు ఫైన్లు కట్టకుండా శిక్షలు పడకుండా ఉండేలా తగిన విధంగా వాహనాలు నడుపుతూ ముందుకు పోవడం ఆలోచించాల్సిన విషయం అని కొనియాడారు.ఇక ప్రధానంగా ఇసుక ట్రాక్టర్ల విషయంలో ఈ ప్రాంతంలో బాగుందని దీనివల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని అడిగిన ప్రశ్నకు సమాధానంగా హెవీ లోడ్ తో వెళ్తున్న ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేస్తున్నామని అలాగే ఇసుక పైన టార్పిన్ తప్పకుండా వెళ్లడం దానివల్ల రోడ్ల పైన అటు ఇటు ఇసుక పడిపోవడంతో ద్విచక్ర వాహనదారులు స్కిడ్ అయి పడిపోవడం కూడా గతంలో జరిగిందని ఇటీవల ఒక ఆఫీసర్ ఫాదర్ కూడా ఇదే ఇసుక ట్రాక్టర్ హై స్పీడ్ కు బలైపోయినాడని, చాలామంది ప్రమాదాలకు గురవుతున్నారని, ఈ విషయంలో ట్రాక్టర్ యాజమాన్లతో ట్రాక్టర్ డ్రైవర్లతో సంబంధిత యాజమాన్యాల తో మాట్లాడి తగిన కంట్రోల్ చేస్తున్నామని మా సిబ్బంది ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ట్రాక్టర్ల గాని ద్విచక్ర ఆటోలు కార్ల వాహనదారులకు సరైన పత్రాలు లేకుండా లైసెన్సులు లేకున్నా షీట్ బెల్ట్ లు పెట్టుకోకుండా పొల్యూషన్ కంట్రోల్ చెకప్ చేసుకోకుండా వెంటనే వాటిని నిలిపివేసి తగిన ఫైన్ వేయడం జరిగిందని చాలా వరకు మా యొక్క నియమాలను పాటిస్తూ సహకరిస్తున్నారని కూడా తెలిపారు. ట్రాక్టర్ యజమానులతో ఇటీవలే చర్చించి ట్రాక్టర్ల ఇసుక పైన తప్పకుండా టార్పిన్ కవర్ కప్పి రోడ్డుపై నడిపించాలని అలాగే ట్రాక్టర్ల వల్ల ఏమైనా ప్రమాదాలు జరిగితే దానికి పూర్తి బాధ్యత వహించాలని చర్చ కూడా చేయడం జరిగిందని వారితో చర్చించామని కూడా తెలుపుతూ కంటైనర్ల హెవీ స్పీడ్ కంట్రోల్ చేసేలా వారి యజమానులతో డిస్కస్ చేశామని రాజీవ్ రహదారి పై ముఖ్యమైన కూడళ్ల వద్ద జాగ్రత్తగా వెళ్లాలని ప్రమాదాలు గురికాకుండా చూసుకోవాలని చెప్పారు. అలాగే సింగరేణి జనరల్ మేనేజర్ ఆఫీస్ పక్కనున్న రాజీవ్ రహదారి మూలమలుపు వద్ద జరుగుతున్న ప్రమాదాలను నివారించుకోవడం కోసం ట్రాఫిక్ కమిషనర్ తో సంబంధిత అధికారులతో కూడా చర్చలు జరిపి తగిన తాత్కాలిక చర్యలు కూడా తీసుకొని కంట్రోల్ చేస్తున్నామని తెలిపారు. సరైన పూర్తిస్థాయి సిబ్బంది లేకున్నా పోలీసు సహకారాలు తీసుకుంటూ మా పరిధిలో ఎలాంటి సంఘటన జరగకుండా ఉండేలా తగిన చర్యలు తీసుకుంటున్నామని దీనికి వాహనదారులు కూడా సహకరించాలని యాజమాన్యాలు సహకరించాలని కూడా సంతోష్ రెడ్డి ఈ సందర్భంగా కోరారు.

## జర్నలిస్టులకు రెండు రోజుల శిక్షణ తరగతులు




**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** సోమవారం విపంచి కళా వేదిక లో మీడియా అకాడమీ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా జర్నలిస్టులకు రెండు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ లక్ష్యాలు, అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులకు అందరికీ అందేలా కృషి చేస్తామని చెప్పారు. అదేవిధంగా మీడియా పక్షాన తమ వంతు సహకారం అందించాలని కోరారు. అదే విధంగా జర్నలిజం వృత్తి కాదు అది ఒక సామాజిక బాధ్యత అన్నారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఆధునిక యుగంలో జర్నలిజం చరిత్రాత్మకమైన మార్పు లు వస్తున్నాయని పేర్కొన్నారు. నైతిక నియమావళి, మీడియా చట్టాలు అనే అంశంపై ప్రసంగించారు. వాస్తవాలు ప్రజా ప్రయోజనం జరిగితే తప్ప బాబా సాహెబ్ అంబేద్కర్ తో పాటు రాజ్యాంగ సభ్యులు ఆశించారో అదే భావన తో జర్నలిస్టులు పని చేయాలన్నారు. వార్తల సేకరణలో సామాజిక ప్రభావం వంటి అంశాలు పూర్తిగా కొత్త రూపం దాల్చాయని ఆయన తెలిపారు, సాంకేతికతను సమగ్రంగా తెలుసుకుంటే వార్తలు సేకరణ సులభం అవుతుంది తెలిపారు, పాఠకుల వ్యక్తిగత అభిరుచులకు అనుగుణంగా వార్తలు ఉండాలని, తెలుగు వార్తలను సులువైన భాష లో వ్రాయాలని సూచించారు. ప్రముఖ సంపాదకులు కే. శ్రీనివాస్ మాట్లాడుతూ, జర్నలిజం గతం వర్తమానం భవిష్యత్తు మీడియా ధోరణులు , యాధునిక యుగంలో మీడియాలో వస్తున్న మార్పుల గురించి వివరించారు. సోషల్ మీడియా యూట్యూబ్ లో వస్తున్న వార్తలు క్షణాల్లో ప్రజల్లో వెళ్తున్నాయని తెలిపారు. సీనియర్ జర్నలిస్ట్ ఉడుముల సుధాకర్ మాట్లాడుతూ, ఫేక్ న్యూస్, సైబర్ క్రైమ్, సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు ఎలా వైరల్ అవుతాయో వివరించారు. సీనియర్ జర్నలిస్ట్ గోవింద్ రెడ్డి మాట్లాడుతూ, నేర వార్తల సేకరణ లో తీసుకోవలసిన జాగ్రత్తలు ,చట్టాల పై అవగాహన ఉండాలని, వార్తలు సేకరించే ముందు నిజనిర్ధారణ చేసుకొని చేసుకుని వ్రాయాలని ఆయన సూచించారు, అలాగే నేర వార్తలు లలో చేయాల్సినవి చేయకూడనివి అంశాలపై క్లుప్తంగా వివరించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జయదేవ్ మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం అమలు తీరును వివరించారు. అందరికి ఉపాధి నీ కల్పించాలనేదే ఈ పథకం ఉద్దేశం అన్నారు. ఇప్పుడు ఈ పథకం అమలుకు సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా వర్క్ లు కేటాయిస్తున్నామన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న జర్నలిస్టులకు సర్టిఫికెట్ లను ప్రధానం చేయడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం లో మీడియా అకాడమీ సెక్రటరీ ఎన్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం కార్పొరేషన్ అధ్యక్ష పదవి కోసం పిసిసికి విన్నపం



**చట్టం రామగుండం :** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి కృషి చేస్తున్న అధికారులను కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా పదవులు అప్పగించాలని పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి 25వ డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు విన్నవించారు. రామగుండం కార్పొరేషన్ ఇంచార్జీ కమిషనర్, పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్‌గా వ్యవహరిస్తున్న అధికారి కాంగ్రెస్ పార్టీకి విధేయులుగా ఉంటూ ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కలుపుకొని పనిచేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కుతూ నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న వీరితో పాటు మరో నలుగురు అధికారులు కూడా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సూచించిన విధంగానే పనిచేస్తూ ప్రజలలో విశ్వాసం పెంచారని అభిప్రాయపడ్డారు. అధికారిక కార్యక్రమాల్లో తాజా మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు ముఖ్య అతిథులుగా పాల్గొని శంకుస్థాపన కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరిస్తున్నారని, కొంతమంది అధికారులు ముందుగానే ఆ ప్రాంతాలకు వెళ్లి కాంగ్రెస్ నాయకులకు సమాచారం అందిస్తూ కార్యక్రమాల్లో పాల్గొనేలా చేస్తూ అధికార పార్టీ కార్యకర్తల తరహాలో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. డివిజన్ కు సంబంధం లేని వ్యక్తులు రావడం, స్థానిక తాజా మాజీ కార్పొరేటర్లకు ఎటువంటి సమాచారం లేకపోవడం, గతంలో కార్పొరేటర్ గా ఉన్న వారికి అధికారిక సమాచారం ఇవ్వడం ఏంటని వారు ప్రశ్నించారు. ఇప్పటికే విజిలెన్స్ విచారణ ఎదుర్కొంటున్న కొంత మంది అధికారులు కూడా ఇదే విధంగా అధికార పార్టీ కార్యకర్తలతో మమేకమై, "మాకు ఎలాంటి ఇబ్బందులు లేవు" అనే ధోరణిలో వ్యవహరిస్తున్నారని విన్నపంలో తెలిపారు. ఈ పరిణామాల దృష్ట్యా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఇంచార్జీ కమిషనర్‌కి అధ్యక్ష పదవి, మిగతా నలుగురు అధికారులకు కూడా వివిధ పదవులు అప్పగించి గౌరవించాలని పిసిసిని కోరారు.

## నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన పోచారం, కాసుల బాలరాజ్



చట్టం న్యూస్ మోస్రా : ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బాన్సువాడ పట్టణ కేంద్రంలోని లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మండపం ( రెడ్డి సంఘం ) లో ఏర్పాటు చేసిన బాన్సువాడ, నసురుల్లాబాద్, బీర్కూర్ మండలాల రేషన్ కార్డు లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ కాసుల బాలరాజు , బాన్సువాడ సబ్ కలెక్టర్ శ్రీమతి కిరణ్మయి, ఉమ్మడి బీర్కూర్ మండల మార్కెట్ కమిటీ అధ్యక్షులు దుర్గం శ్యామల శ్రీనివాస్, బాన్సువాడ, నసురుల్లాబాద్, బీర్కూర్ మండలాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు

## అర్హులైన వారిని విచారణ చేసి రేషన్ కార్డులు మంజూరు చేయాలి



**చట్టం రామగుండం :** రామగుండం తహసీల్దార్ కార్యాలయానికి 5,556 దరఖాస్తులు రాగ 3,197 అప్రూవల్ చేస్తే 888 జిల్లా పౌరసరఫరాల కార్యాలయంలో పెండింగ్, మిగితా 1470 స్థానిక స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో విచారణ చేసి మంజూరు చేస్తామన్నా తహసీల్దార్. రామగుండం మున్సిపల్ అధికారులు ప్రజాపాలన పేరుతో ప్రజలను పరేషాన్ చేసి రేషన్ కార్డులు ఇస్తామని హడావిడి చేసి ఒక్క రేషన్ కార్డు కూడ మంజూరు చేయలేదు. రామగుండం తహసీల్దార్ కలిసి అర్హులైన వారికి రేషన్ కార్డులు త్వరితగతిన మంజూరు చేయాలని మద్దెల దినేష్ కోరారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అర్హులైన ప్రజలు రేషన్ కార్డులు ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం 2024 జనవరి లో నిర్వహించిన ప్రజా పాలన, మీ సేవ కేంద్రాల ద్వారా పది వేల మందికి పైగా దరఖాస్తు చేసుకుంటే అధికారులు కేవలం వేయి మందికి పైగా రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని ప్రకటించారని, అర్హులైన వారికి ఇంకెప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. రామగుండం తహసీల్దార్ ఈశ్వర్ ప్రసాద్ ని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ద్వారా మద్దెల దినేష్,గడప శ్రీకాంత్ లు కలిసి అర్హులైన వారికి విచారని చేసి రేషన్ కార్డులు మంజూరు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం ఫైట్ ఫర్ బెటర్ సోసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ మాట్లాడుతూ..... మొత్తం మీ సేవ ద్వారా రామగుండం తహసీల్దార్ కార్యాలయానికి చేరిన 5,556 దరఖాస్తులు రాగ 3,197 అప్రూవల్ చేసామని 888 జిల్లా పౌరసరఫరాల అధికారి కార్యాలయంలో పెండింగ్లో ఉన్నాయని మిగిత 1470 వరకు స్థానిక ఎమ్మార్వో కార్యాలయం లో ఉన్నాయని వాటి పై విచారణ కొనసాగుతున్నాయని అనంతరం అట్టి రేషన్ కార్డ్ లు మంజూరు చేస్తామని తహసీల్దార్ ఈశ్వర్ ప్రసాద్ స్పష్టంగా చెప్పడం జరిగిందన్నారు. ఇక పోతే రామగుండం నగర పాలక సంస్థ అధికారులు గతంలో కూడ ప్రజాపాలన పేరుతో హడావిడి చేస్తూ నాన హంగామా సృష్టిస్తూ రేషన్ కార్డులు ఒకటే రోజులో మంజూరు చెస్తామన్నట్లే ప్రచారం చేసారని ధరఖాస్తులు ప్రజల నుండి పెద్ద ఎత్తున స్వీకరించారని ఇప్పటి వరకు ఒక్కటీ అంటే ఒక్కటీ కూడ మంజూరు చేయాలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేసారు.అర్హులైన పేద ప్రజలు రేషన్ కార్డులు లేక అనేక అవస్థలు పడుతున్నారని, ప్రజాపాలన లో సుమారు 7749 దరఖాస్తుల డాటా ఎంట్రీ ప్రభుత్వ ప్రత్యేక యాప్ లో అప్ లోడ్ చేసి సంవత్సరం గడిచినా ఇప్పటి వరకు ఎందుకు రేషన్ కార్డులు మంజూరు చేయలేదని అధికారులను ప్రశ్నించారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, పౌరసరఫరాల శాఖ అధికారుల జాప్యం వాళ్ళ అర్హులైన వారికి రేషన్ కార్డ్లు అందలేక వివిధ రకాలుగా నష్టపోతున్నారన్నారు. కనీసం ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, రేవన్యూ కలెక్టర్, లోకల్ అదనపు కలెక్టర్ లు స్పందించి రామగుండం పారిశ్రామిక ప్రాంత పరిధిలోని అర్హులైన పేద ప్రజలందరికీ రేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని దినేష్ డిమాండ్ చేసారు. లేని యెడల ధరఖాస్తూ దారులతో కార్యాలయాల ముందు ఆందోళనలు తప్పవని హెచ్చరించారు.

## నెలకు ఆరు వేల భరణం కట్టలేక.. సెకండ్ వైఫ్‌ను పోషించలేక.. చైన్ స్నాచర్‌గా మారిన భర్త



**చట్టం మెదక్ ప్రతినిధి :** దొంగతనాల వెనుక మోటో కొన్నిసార్లు విచిత్రంగా అనిపిస్తుంటుంది. కొందరు ఏ పని చేతకాక.. సోమరితనంతో.. ఈజీ మనీ కోసం దొంగతనాలకు అలవాటు పడుతుంటారు. మరికొందరు పరిస్థితుల కారణంగా దొంగలుగా మారుతుంటారు. దీనికి సరైన ఉదాహరణే ఈ స్టోరీ. భార్యకు భరణం చెల్లించడం కోసం దొంగగా మారిన వ్యక్తి చెప్పిన విషయాలు తెలుసుకుంటే ఆశ్చర్యం కలగక మానదు. భార్యకు భరణం కట్టేందుకు దొంగతనం చేసిన ఘటన మహారాష్ట్ర నాగ్ పూర్ సమీపంలో చోటు చేసుకుంది. మన్కాపూర్ లోని గణపతినగర్ కు చెందిన కన్నయ్య నారాయణన్ బౌరుషి అనే వ్యక్తి చైన్ స్నాచింగ్ చేసి దొరికిపోయాడు. 74 ఏళ్ల మహిళ మెడలో చైన్ దొంగిలించడంతో ఈ కేసు వెలుగులోకి వచ్చింది. జయశ్రీ జైకుమార్ గాడే అనే 74 ఏళ్ల మహిళ ఫిబ్రవరి 22న మనిష్ నగర్ ఏరియాలో తన చైన్ ఎత్తుకెళ్లారని కంప్లైంట్ ఇచ్చింది. దీంతో కేసు బుక్ చేసి దర్యాప్తు చేసిన పోలీసులు ఎట్టకేలకు చైన్ స్నాచర్ ను పట్టుకున్నారు.

**భరణం చెల్లించేందుకే**

చైన్ కేసు ఫిబ్రవరీలో కంప్లైంట్ ఇస్తే మొత్తానికి జులై లో దొరికిపోయాడు దొంగ. కెమెరాలు, స్థానిక దొంగల నుంచి లభించిన వివరాలతో ఎట్టకేలకు పట్టుకున్నారు. అయితే విచారణ సందర్భంలో కన్నయ్య చెప్పిన వివరాలు విని పోలీసులు షాక్ అయ్యారు. తప్పని పరిస్థితుల్లో దొంగతనాలకు అలవాటు పడినట్లు చెప్పాడు. నెలకు రూ.6 వేలు తన మాజీ భార్యకు భరణం చెల్లించాలని.. అందుకే చైన్ స్నాచింగ్ చేస్తున్నట్లు చెప్పాడు. విడాకుల కేసులో తన భార్యకు నెలకు రూ.6000 చెల్లించాల్సిదిగా కోర్టు తీర్పు ఇచ్చిందనీ.. అప్పటినుంచి దొంగతనాలు చేస్తున్నట్లు చెప్పాడు.

కన్నయ్య కోవిడ్19 (కరోనా) సమయంలో రెండో వివాహం చేసుకున్నాడు. అయితే గత రెండేళ్లుగా ఉద్యోగం లేక ఇబ్బందులు పడుతున్నాడు. కోర్టు తీర్పు ప్రకారం నెలనెలా భరణం కట్టాల్సి ఉందని.. ఉద్యోగం లేక.. డబ్బులు లేక దొంగతనాలు చేసి భరణం చెల్లిస్తున్నట్లు చెప్పటంతో ఆశ్చర్యానికి గురయ్యారు పోలీసులు. ఈ రెండు మూడు నెలల్లో నాలుగు చైన్ స్నాచింగ్ చేసినట్లు ఒప్పుకున్నాడు.

## కన్నాపూర్ జక్కయ్య వారి కుంట ఆక్రమణ

- కలెక్టర్‌కు రైతు ఫిర్యాదు



**చట్టం, శంకరపట్నం :** శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామంలోని జక్కయ్య వారి కుంట ఆక్రమణపై అడితం మహేందర్ అనే రైతు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ కుంటను 1956లో నిర్మించిన ఈ కుంట ద్వారా గత కొన్ని దశాబ్దాలుగా వానాకాలం, యాసంగి పంటలకు సాగునీరు అందుతోందని, దీనిపై వందలాది రైతులు ఆధారపడి ఉన్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.అయితే, గత కొంతకాలంగా ఓ రైతు కుంట మత్తడిని ధ్వంసం చేసి, కుంట శిఖం (కుంట భూమి)లో అక్రమంగా వరి సాగు చేస్తున్నారని మహేందర్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ అక్రమ సాగు వల్ల కుంటలో నీటి నిల్వ తగ్గిపోయి, తమ పంటలకు సాగునీరు అందక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కుంట ఆయకట్టుపై ఆధారపడిన తమలాంటి ఎంతో మంది రైతులు ఈ చర్యతో ఇబ్బందులు పడుతున్నారని, దీనిపై ఇరిగేషన్ అధికారులు తక్షణమే విచారణ జరిపి, అక్రమ సాగు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్‌ను కోరారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు అధికారులు త్వరితగతిన స్పందించాలని మహేందర్ విజ్ఞప్తి చేశారు.


Printed, Published and Owned by SIRIGADA PRASAD and Printed at INDUR OFFSET PRINTERS, Opposite Cheer Hanuman Temple, Weekly Bazar, Nizamabad District,Telangana 503001., and Published at: H.No. 3-3-486/2, Gayathrinagar, Varni road, Nizamabad District, Telangana - 503001.,Editor: SIRIGADA PRASAD. RNI.No. TELTEL/2010/32350. Cell ;9948884497. prasadsirigada27@gmail.com